

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV — STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 197 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 13, జూన్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్






# ఘోర ప్రమాదం..

- దుఃఖసాగరంలో వందల కుటుంబాలు
- హఠాత్తుగా కుప్పకూలి పోవడానికి కారణాలు ఏమిటి
- రోధిస్తున్న కుటుంబాలు మార్చురీలలలో మృతదేహాలు
- కాలి బూడిదైన మృతదేహాలు
- ప్రపంచ దేశాలను గజగజ వణికించిన అహ్మదాబాద్ ఘటన
- సాంకేతిక లోపం లేకుండా ఎలా కూలిపోయింది ?
- విమాన కూల్చివేతపై తీవ్రమైన ఒత్తిడిలో ప్రపంచ దేశాలు
- భారతదేశ ఉనికి నిలబడేనా? విచారణ సరిగా సాగినా
- గుజరాత్ ఘటన లక్షల కోట్ల ఆదాయానికి గండి కొట్టేనా
- డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్, (జై భీమ్ డెస్క్):**

ముందస్తు ప్రమాదాన్ని పసిగట్టకపోవడంతో ప్రమాదం సంభవిస్తున్నట్లు భావిస్తున్నప్పటికిని ప్రధాన వ్యక్తుల ప్రాణాలు గాల్లో కలిసిపోవడం దుఃఖసాగారాన్ని నింపిందని డాక్టర్ బరిగెల శివ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ప్రపంచ స్థాయి విమానాలను పరిశీలించకుండా ఎయిర్లైన్స్ ప్రయాణాల కోసం ఉపయోగించడం ప్రమాదం సంభవించడానికి ప్రధాన కారణమన్నారు. టేకాఫ్ కొనసాగించిన కొద్దిసేపటికి ఒక్కసారిగా విమానం కూలిపోవడం విచారకరమన్నారు.విమానం నేరుగా బిజీ మెడికల్ కాలేజ్ హాస్టల్ పై కూలడంతో హాస్టల్లో ఉన్న సుమారు 40 మందికి పైగా వైద్య విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందారన్నారు.ఎయిర్ విమానం కుప్పకూలిన సమీపంలో పలు భవనాలు ధ్వంసం అయినట్లు తెలుస్తున్నప్పటికిని జరిగిన ప్రాణనాష్టం వెలుగులోకి రావాలన్నారు.అతిపెద్ద ప్రమాదకరమైన సంఘటనగా పరిగణిస్తున్న ఎయిర్ ఇండియా విమాన ప్రమాదాన్ని ప్రపంచ దేశాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయన్నారు. ముందస్తుగా ప్రమాదం సంభవిస్తుందని రెండు గంటల ముందు హెచ్చరికలు జారీ చేయబడ్డప్పటికిని నిర్లక్ష్యం వల్లే లోపం జరిగిందని సాంకేతిక నిపుణులు అనుమానాలు వ్యక్తపరుస్తున్నారన్నారు.లోతైన అధ్యయనంలో విచారణ కొనసాగించి నిజ నిర్ధారణ జరిపిన పిదప ప్రపంచ దేశాలకు సరైన సమాధానం వీలైనంత త్వరగా చేరవేయాలన్నారు.ప్రధానంగా ప్రమాదం

- మిగతా 2లో..





## ప్రమాదంపై సిఎం రేవంత్ రెడ్డి విచారం

**హైదరాబాద్,జూన్12(జై భీమ్ న్యూస్):**

అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం కూలిపోయిన దుర్ఘటనపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగినప్పుడు విమానంలో దాదాపు 200 మందికిపైగా ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారనే సమాచారం తెలియటంతో.. అందరూ సురక్షితంగా ఉండాలని ఆయన భగవంతుడిని ప్రార్థించారు. బాధితులను, వారి కుటుంబాలను ఆదుకోవడానికి వీలైనంత వేగంగా సమర్థవంతంగా సహాయక చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.



## విమాన దుర్ఘటన మహా విషాదం

ఘటనా స్థలిని పరిశీలించిన రామ్మోహన్, అమిత్ షా
దుర్ఘటనపై సమగ్ర దర్యాప్తు
కుట్ర కోణం ఉంటే ఎవ్వరినీ వదలం
కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

7

## అభివృద్ధి సంక్షేమం మాకు రెండు కళ్లు

తల్లికి వందనం విడుదల సందర్భంగా సిఎం చంద్రబాబు

6



## పబ్‌లో హంగామా..

నటి కల్పికపై కేసు నమోదు

వివరాలు 2లో




6

## తెలంగాణలో భారీగా ఐఎఎస్‌ల బదిలీ

- 36మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
- పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్
- ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా నవీన్ మిట్టల్
- హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా హరిచందన దాసరి

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# ఘోర ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

జరిగిన విమానంలో ప్రయాణిస్తున్న వారిలో భారతీయులు 169 మంది బ్రిటీషర్లు 53 మంది కెనెడియన్ ఒకరు పోర్చుగీసు వారు ఏడుగురు విమాన సిబ్బంది 12 మందితో కలిపి242 మంది ప్రయాణికులు కాళీ బూడిదైనట్లు మృతదేహాలను పోస్టుమార్టం నివేదికల కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు తరలిస్తున్నారన్నారు. ప్రపంచ దేశాలను ఒక్కసారిగా వణికించిన అహ్మదాబాద్ విమాన ఘటన భారతదేశ ఉనికిని ఒక్కసారిగా దెబ్బతీసిందన్నారు.సంఘటనపై అప్పుడే భారీ ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతుండగా నేరుగా ప్రధానమంత్రి స్పందించి విమాన సంఘటనపై విచారం వ్యక్తం చేయడం కుటుంబాలకు సానుభూతిని ప్రకటించడం ప్రమాదాన్ని విచారణకు ఆదేశించడం ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు ఏ విధంగా సహాయ పడాలో కేంద్ర మంత్రిత్వ శాఖలతో చర్చిస్తుండడం విమాన కూల్చివేత పట్ల నిజమైన ఆధారాలు వెలుగులోనికి వచ్చే ఆస్కారం ఉందన్నారు.మూడు దేశాలకు సంబంధించిన ప్రతినిధులు ప్రయాణించిన విమానం ఒక్కసారిగా కూలిపోవడం పట్ల ప్రపంచ దేశాలు తట్టుకోలేకపోతున్నాయన్నారు.యుద్ధ ప్రాతిపదికన విచారణ కాదేశిస్తే తప్ప భారత దేశ ఉనికిని కాపాడుకోలేమన్నారు.మొన్నటికి మొన్న ఫహల్గాం దాడి జరిగి 27 మంది భారతీయులు క్రూరంగా చంపబడగా నేడు ఎయిర్ ఇండియా బోయింగ్ 787-7డ్రీమ్ లైనర్ విమానం ఒక్కసారిగా కుప్పకూలి వందల సంఖ్యలో ప్రాణాలను బలిగొందన్నారు.ఎయిర్ లైన్ విమానాలలో అత్యున్నత అధునాతనమైన సౌకర్యాలు ప్రయాణ మార్గాలను ఎప్పటికప్పుడు వీక్షించే ఆస్కారం ఉన్నప్పుడు ఎయిర్ ఇండియా కంట్రోల్ రూమ్ ప్రమాదాన్ని పసిగట్టిందా పసిగట్ట లేకపోయిందా వెలుగులోకి రావాల్సి ఉందన్నారు.ప్రయాణికులలో169 మంది భారతీయులలో ప్రమాదం సంభవించడానికి అక్రమార్కులైన కారకులు ఎవరైనా ఉన్నారా క్షేత్రస్థాయి విచారణ జరగాలన్నారు.సాంకేతిక లోపం జరిగినట్లయితే ఎయిర్లైన్ కటాఫ్ అయ్యేంతవరకు విమానం ఎలా ప్రయాణించగలదన్నారు. ఒకసారిగా కుప్పకూలిపోవడం వెనకాల కుట్ర కోణాలు ఏమైనా దాగి ఉన్నాయా విచారణ అధికారులు ప్రతి ఆధారాన్ని వెలుగులోనికి తీసుకురావాలన్నారు.యావత్ భారతదేశం ప్రతిష్ట విమాన ప్రమాదంపై ఆధారపడి ఉన్నదన్న సంగతిని ప్రభుత్వం విచారణ అధికారులు గుర్తించి ప్రాణాలు కోల్పోయిన కుటుంబానికి జవాబుదారీతనంతో కూడిన సమాధానాన్ని అందించాలన్నారు.ఒకదాని వెనుక మరొకటి క్రూరమైన దాడులు జరుగుతుండగా ముందస్తు చర్యల్లో భాగంగా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించకపోవడం ప్రమాదానికి ప్రధాన కారణమై ఉండొచ్చన్నారు.కొద్దిరోజుల వ్యవధిలోని సాంకేతిక నిపుణుల సమక్షంలో ఆధారాలన్నీ బయటకు వచ్చే ఆస్కారం ఉందన్నారు.గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ లో సంఘటన జరగడం పలు రకాల అనుమానాలకు దారితీస్తున్నప్పటికిని కోల్పోయిన ప్రాణాల దృష్ట్యా ఏలాంటి విమర్శలు చేయకుండా విచారణ కొనసాగే వరకు సంయమనం పాటిస్తూ వేచి చూడాలన్నారు. ప్రమాద సంఘాటనను విచారిస్తున్న కొలది మరణాల సంఖ్య పెరుగుతూనే ఉందన్నారు. రాజకీయ నాయకులు ఉపయోగిస్తున్న విమానాలు కట్టుదిట్టమైన భద్రత వలయంలో నడుస్తుండగా ప్రయాణికుల రాకపోకల కోసం దేశ విదేశాల్లో తిరుగుతున్న ఎయిర్లైన్ విమానాలు మాత్రం ప్రయాణ సౌకర్యాల లేమిలో తిరుగుతున్నట్లు దేశవ్యాప్తంగా వదంతులు వినిపిస్తున్నాయన్నారు. వందల మంది ప్రాణాలను బలికొన్న విమాన దుర్ఘటనను సాంకేతిక లోపం అని చూపిస్తారా సరైన కోణంలో విచారణ చేస్తారా విచారణ అధికారుల మీద ఆధారపడి ఉంటుందన్నారు. ప్రమాద మంటల్లో మాడి మసైపోయిన మృతదేహాలను గుర్తింపు శక్యం కాని విధంగా ఉన్నాయన్నారు. ఇతర దేశాల మృతదేహాల పట్ల భారత ప్రధాన మంత్రి భారత రక్షణ శాఖ అధికారులు ఇండియన్ ఎయిర్లైన్ అధికారులు ఏ విధమైనటువంటి బదులిస్తారో గమనించాలన్నారు. ఇండియన్ ఎయిర్లైన్ విమానాశ్రయం సంస్థ ద్వారా దేశానికి లక్షల కోట్ల ఆదాయం వస్తున్నప్పుడు ప్రస్తుతం జరిగిన సంఘటన దృష్ట్యా భారత ఆర్థిక రవాణాపై ఏ విధమైనటువంటి నష్టం సంభవించబోతుందో తెలుసుకోవాలన్నారు.

## కెసిఆర్, కిషన్ రెడ్డి ఎప్పటికీ ఒక్కటి కాదు

**హైదరాబాద్,జూన్ 12(జై భీమ్ న్యూస్):**

గల్లీలో గలీజ్ దందాలు చేస్తూ ఢిల్లీలో గులాం గిరి చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తీరు ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో వేముల ప్రశాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో చిట్ చాట్ చేశారు. మంత్రుల శాఖల కేటాయింపు కోసం, కాంగ్రెస్ పార్టీ అధినేతల అపాయింట్‌మెంట్ కోసం రెండు రోజులు ఢిల్లీలో పడిగాపులు కాసి అపాయింట్‌మెంట్ దొరకని ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నాడు. కేసీఆర్, కిషన్ రెడ్డి ఒక్కటే అని రేవంత్ రెడ్డి అన్న మాట అబద్ధం, అవాస్తవం. రేవంత్ రెడ్డి బీజేపీ ఒక్కటి అన్నది వాస్తవం. రేవంత్ రెడ్డి ,బీజేపీ దోస్తాన్ చాలా సార్లు బయట పడింది. లోక్‌సభ ఎన్నికల్లో బలహీన అభ్యర్థులను పెట్టి బీజేపీ ఎంపీలు గెలవడానికి రేవంత్ రెడ్డి సహాయ పడ్డారు. స్వయంగా ఈ మాట బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మల్కాజ్‌గిరిలో ఈటల రాజేందర్‌ను గెలిపించడానికి వేరే ప్రాంతం నుంచి సునీతా మహేందర్ రెడ్డిని నిలబెట్టారు. కిషన్ రెడ్డిని గెలిపించడానికి బీఆర్ఎస్‌లో ఉన్న దానం నాగేందర్‌ని సికింద్రాబాద్‌లో నిలబెట్టారు. కాంగ్రెస్ నుండి గతంలో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా పలుమార్లు పోటీ– చేసిన అనుభవం ఉన్న జీవన్ రెడ్డికి కాదని ప్రత్యక్ష రాజకీయాలతో సంబంధం లేని వెలిచాల రాజేందర్‌కు కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్‌పై పోటీకి నిలిపారు. ఇలా నిజమాబాద్‌లో అరవింద్‌పై, మెదక్‌లో రఘునందన్‌పై, ఆదిలాబాద్‌లో నగేశ్‌లపై రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి బలహీన అభ్యర్థులను నిలబెట్టారు. 8 మంది బీజేపీ ఎంపీలలో 7 మందిని రేవంత్ రెడ్డినే గెలిపించారు. బీజేపీ పార్టీ కూడా రేవంత్ రెడ్డిపై ఈగ వాలనివ్వడం లేదు అని వేముల ప్రశాంత్ రెడ్డి గుర్తు చేశారు. స్వయంగా ప్రధాని మంత్రి మోదీ ఎలక్షన్ ప్రచారంలో తెలంగాణలో ఆర్ ఆర్ ట్యాక్స్ నడుస్తుంది అని మాట్లాడిన ఈడి, సీబీఐ ఎందుకు రావడం లేదు..? ఓటుకు నోటు కేసు ఎటుపోయింది, ఎందుకు జాప్యం జరుగుతోంది..? రేవంత్ రెడ్డి ఢిల్లీకి పోయినప్పుడు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరకదు కానీ ప్రధానిని కలవడానికి 15 నిమిషాల్లో అపాయింట్‌మెంట్ ఎలా దొరుకుతుంది..? బండి సంజయ్ బహిరంగంగానే రేవంత్ రెడ్డి పదవి కాపాడుకోవాలని సూచనలు ఇస్తున్నాడు. బీఆర్ఎస్‌ను రాజకీయంగా బొంద పెట్టడానికి కాంగ్రెస్, బిజెపి కలిసి పని చేయాలి అని బండి సంజయ్ అన్నారు. బీజేపీ కాంగ్రెస్ ఒక్కటే అనే సంకేతం బండి సంజయ్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి బీజేపీలో జాయిన్ అయితే స్వాగతిస్తామని ఎంపీ అరవింద్ అంటు–న్నారు. ఇది రేవంత్ రెడ్డి, బీజేపీ దోస్తానకు సంకేతము కాదా..? నేను బీజేపీ స్కూల్‌లో చదువుకున్న అని రేవంత్ రెడ్డి ఢిల్లీలో అన్నారు. హైదరాబాద్‌లో అన్నది మోదీ విన్నాడో లేదో అని మళ్ళీ అవే మాటలు ఢిల్లీలో మాట్లాడిండు. బీజేపీలోకి వెళ్తాను అని సూచన ఇస్తున్నట్టు–న్నాడు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళు రేవంత్ రెడ్డిని నమ్మకండి.. కాంగ్రెస్ పార్టీని ఖతం చేసి బీజేపీలోకి పోతారు అని ప్రశాంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ తెలంగాణకు ఆత్మ. తెలంగాణ కోసం కేసీఆర్ పోరాడుతున్న సందర్భంలో ఉద్యమకారులపైకి తుపాకీ ఎక్కు పెట్టిన రేవంత్ రెడ్డి తెలంగాణకు శత్రువు. ఏపీకి చంద్రబాబు నీళ్లు తీసుకెళ్తుంటే నోరు ముసుకున్న రేవంత్ రెడ్డి తెలంగాణ శత్రువు. కేసీఆర్ హయాంలో తలసరి ఆదాయంలో దేశంలో మొదటి స్థానంలో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 4వ ప్లేస్‌కు, జీడీపీలో 4వ స్థానంలో ఉన్న రాష్ట్రాన్ని 13వ స్థానానికి దిగజార్చిన నువ్వు తెలంగాణ శత్రువు. తెలంగాణ అప్పుల పాలైందని, తెలంగాణ ముఖ్యమంత్రిగా వెళ్తే దొంగలా చూస్తున్నారని తెలంగాణ పరువు తీస్తున్న రేవంత్ రెడ్డి తెలంగాణకు శత్రువు అని ప్రశాంత్ రెడ్డి ధ్వజమెత్తారు. బీజేపీ, కాంగ్రెస్ కలిసి తెలంగాణకి అన్యాయం చేస్తున్నారు. 8 మంది కాంగ్రెస్, 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి తెలంగాణకు ఒక్క రూపాయి తీసుకురాలే. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న టీ–డీపీ ఎంపీలు వేల కోట్లు– నిధులు తెచ్చుకున్నారు. నిధుల వరద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకుపోతున్నారు. పోలవరం, అమరావతి రాజధాని, విశాఖ స్టీల్ ఎ÷–లాంట్‌కు వేల కోట్లు–, బనకచర్లకు జాతీయ హోదా తెస్తుంటే మన కాంగ్రెస్, బిజెపి ఎంపీలు ఒక్క రూపాయి కూడా తెలంగాణకు తేవట్లేదు. కాబట్టి తెలంగాణకి అసలైన శత్రువులు బీజేపీ కాంగ్రెస్ పార్టీలే..? బీఅరెస్ పార్టీకి, కేసీఆర్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం.. బీఆర్ఎస్ ఎంపీలు గెలిచి ఉంటే తెలంగాణకు ఈ గతి పట్టేదా. 45 సార్లు ఢిల్లీకి పోతే 4 సార్లు కూడా రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ దొరకలేదు. తెలంగాణ ముఖ్యమంత్రి బతుకు అలా ఉంది అని ప్రశాంత్ రెడ్డి విమర్శించారు.




## విమానంలో మాజీ సిఎం రూపాని

**సోషల్ మీడియాలో చివరి ఫోటో ప్రత్యక్షం**

**అహ్మదాబాద్,జూన్ 12(జై భీమ్ న్యూస్) :**

సర్దార్ వల్లభాయ్‌పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిరిండియా విమానం కొన్ని సెకెన్లలోనే కూలిపోయిన విమానంలోనే గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపాని కూడా ఉన్నారు. లండన్‌లో చదువుకుంటున్న తన కూతురిని చూసేందుకు విజయ్ రూపాని ఎయిరిండియా విమానంలో పయనమయ్యారు. విమానంలో ఆయన కూర్చున్న ఫొటో ఒకటి బయటకు వచ్చింది. వేరే ప్రయాణికురాలు విమానంలో తన సీటులో కూర్చున్న విజయ్ రూపానిని ఫొటో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. విమానం ఎక్కినట్టు నిర్ధారించే ప్యాసింజర్ జాబితాలో కూడా ఆయన పేరు ఉంది. విమానంలో ప్రయాణిస్తున్న అందరూ చనిపోయినట్టు వార్తలు వస్తున్నాయి. దీంతో విజయ్ రూపాని చివరి ఫొటో ఇదే అంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కాగా, విమాన ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు సంఘటనా స్థలానికి బయల్దేరారు. ప్రధాని మోదీ కూడా రామ్మోహన్ నాయుడుతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. మరోవైపు ఎయిరిండియా ఛైర్మన్ చంద్రశేఖరన్ ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాం÷–రతి వ్యక్తం చేశారు. బాధిత కుటు–ంబాలకు అండగా ఉంటామని ప్రకటించారు.

## విమానప్రమాదంలో 242 మంది మృతి చెందినట్లే

**నివాస ప్రాంతంలో ప్రమాదం వల్ల మృతుల సంఖ్య పెరిగే ఛాన్స్**
**అహ్మదాబాద్ పోలీసు కమీషనర్ జీఎస్ మాలిక్**

**అహ్మదాబాద్,జూన్12(జై భీమ్ న్యూస్):**

అహ్మదాబాద్‌లో ఇవాళ జరిగిన విమాన ప్రమాదంలో 242 మంది మరణించారు. విమానాశ్రయం నుంచి టేకాఫ్ తీసుకున్న కొన్ని క్షణాల్లోనే ఆ విమానం కూలింది. ప్రమాదం నుంచి ఎవరూ బ్రతికినట్లు– లేరని అహ్మదాబాద్ పోలీసు కమీషనర్ జీఎస్ మాలిక్ తెలిపారు. అంతర్జాతీయ మీడియా సంస్థ ద అసోసియేటెడ్ ప్రెస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన వెల్లడించారు. రెసిడెన్షియల్ ప్రాంతంలో విమానం కూలడం వల్ల అదనంగా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు ఆయన చెప్పారు. అయితే బోయింగ్ డ్రీమ్‌లైనర్ ప్రమాదం వల్ల మొత్తం ఎంత మంది చనిపోయారన్న విషయాన్ని ఇప్పుడే చెప్పలేమని, దానిపై త్వరలో ప్రకటన చేస్తామన్నారు. ప్రమాద సమయంలో విమానంలో 232 మంది ప్రయాణికులు, 10 మంది సిబ్బంది ఉన్నారు. విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటీ–ష్ జాతీయులు, ఏడు మంది పోర్చుగీస్, ఓ కెనడా దేశస్థుడు ఉన్నారు. అహ్మదాబాద్‌లోని మేఘనీనగర్ ఏరియాలో ఉన్న దార్‌పుర్‌లో విమానం కూలింది. ఎమర్జెన్సీ బృందాలు ఆ ప్రాంతానికి హుటాహుటిన చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. ఏ కారణం చేత ప్రమాదం జరిగిందో అధికారులు ఇంకా నిర్ధారించలేదు. విమానంలో ప్రయాణిస్తున్న మాజీ సీఎం విజయ్ రూపానీ మృతిచెందినట్లు గుజరాత్ ప్రభుత్వం ప్రకటించింది.



## చంద్రాబుతో టాలీవుడ్ ప్రముఖుల భేటీ

**15న కలిసేందుకు అపాయింట్‌మెంట్**

**అమరావతి,జూన్12(జై భీమ్ న్యూస్):**

టాలీవుడ్‌లో ఆసక్తిపరిణామాలు చోటు చేసుకోబోతున్నాయి. ఆంధ్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావొచ్చింది. ఈ కాలంలో టాలీవుడ్ ప్రముఖులు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలవకపోవడం పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అసహనం వ్యక్తం చేశారు. తన అసహనాన్ని బహిర్గతం చేశారు. పవన్ చేసిన వ్యాఖ్యలపై టాలీవుడ్ ప్రముఖులు స్పందించారు. ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్, దిల్ రాజు వంటి వారు పవన్ సూచనలను సానుకూలంగా తీసుకున్నారు. దిల్ రాజు అయితే, 'పవన్ గారు నాకు అన్నలాంటివారు. ఆయన చెప్పినదాన్ని పరిశీలించకుండా ఉండలేం' అని పేర్కొన్నారు. దీంతో టాలీవుడ్ ప్రముఖులు కలిసి ఏపీ సీఎం చంద్రబాబును కలవాలన్న నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 15వ తేదీన ఉండవల్లిలో చంద్రబాబును కలిసేందుకు అప్పాయింట్ మెంట్ కోరారు. ఆ రోజు సాయంత్రం 4 గంటలకు అప్పాయింట్ మెంట్ కోరినట్టు– సమాచారం. దాదాపు 30 మంది వరకు సినీ రంగ ప్రముఖులు ఏపీ సీఎంను కలవనున్నట్లు– తెలుస్తోంది. అల్లు అరవింద్, దిల్ రాజు పరిశ్రమ నుంచి పెద్దలుగా తమ సమస్యలను చంద్రబాబుకు వివరించనున్నారు. చంద్రబాబును కలిసే ప్రక్రియకు పవన్ కళ్యాణ్ సారథ్యం వహించనున్నట్లు– సమాచారం. ఈ భేటీలో ప్రధానంగా సినిమా నిర్మాణం, ప్రదర్శనకు సంబంధించిన విధానాలు, పన్నుల అంశాలు, బెనిఫిట్ షోలు, టికెట్ ధరల నియంత్రణ వంటి కీలక అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. కాగా, పవన్ నటించిన హరిహర వీరమల్లు సినిమా విడుదల సందర్భంగా థియేటర్లపై తీసుకున్న కొన్ని నిర్ణయాలు పవన్ కళ్యాణ్‌కి నచ్చకపోవడంతో, సినీ రంగంపై నేరుగా వ్యాఖ్యలు చేశారు. అయితే ఆ సమయంలో అల్లు అరవింద్, దిల్ రాజు వంటి నిర్మాతలు స్పందిస్తూ పవన్ కళ్యాణ్ సినిమాని ఆపే దమ్ము ఎవరికి ఉందని కామెంట్ చేశారు. ఏది ఏమైన ఇప్పుడు టాలీవుడ్ ప్రముఖులు చంద్రబాబుతో భేటి కానుండడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## పబ్‌లో హంగామా..నటి కల్పికపై కేసు నమోదు

**హైదరాబాద్,జూన్12(జై భీమ్ న్యూస్):**

ప్రిజం పబ్ లో నానా హంగామా చేసిన నటి కల్పిక పైన పోలీసులు కేసు నమోదు చేశారు. గత నెల 29న, రాత్రి సమయంలో పబ్‌కి వెళ్లిన కల్పిక అక్కడి సిబ్బందిపై అసభ్యంగా ప్రవర్తించింది. అర్ధరాత్రి సమయంలో పబ్బులో తనకు కాంప్లిమెంటరీ కావాలని హంగామా చేయడంతో, అక్కడికి పోలీసులు వచ్చారు. పోలీసుల పైన కూడా కల్పిక దురుసుగా వ్యవహరించారు. అంతేకాకుండా పబ్బులో ప్లేట్లు గ్లాసులుతో పాటు ఫర్నిచర్‌ని కూడా కల్పిక ధ్వంసం చేసింది. ఈ నేపథ్యంలో, ప్రిజం పబ్ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసును విచారించిన అనంతరం కోర్టు అనుమతి తో పోలీసులు నటి కల్పికపై కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై ఇంకా విచారణ కొనసాగుతోంది. సినీ రంగంలో గుర్తింపు తెచ్చుకున్న కల్పికపై ఇటువంటి ఆరోపణలు రావడంతో సినీ వర్గాల్లో కలకలం రేగింది.

## కేబినేట్‌లో గొల్లకుర్మలకు ప్రాతినిధ్యం ఇవ్వాల్సిందే

**ఆలేరు ఎమ్మెల్యే విప్ బీర్ల ఐలయ్య డిమాండ్**

**హైదరాబాద్,జూన్12(జై భీమ్ న్యూస్):**

తెలంగాణలో గొల్లలు, కుర్మలు వేరని దుష్ప్రచారం చేశారని.. కానీ గొల్లలు, కుర్మలు ఒక్కటే అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గొల్ల, కుర్మల తరుపున తాను ఒక్కడినే ఎమ్మెల్యేగా ఉన్నానని గుర్తు చేశారు. గొల్ల, కుర్మలు లేకుండా ఇప్పటి వరకు కేబినెట్ లేదని.. ఈసారి కూడా మంత్రి వర్గంలో గొల్ల, కుర్మలకు చాన్స్ ఇవ్వాలని కోరారు. ఈ విషయంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కూడా కలుస్తాం అని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. గురువారం పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌ని కలిసి గొల్ల, కుర్మలకు పార్టీలో, మంత్రి వర్గంలో అవకాశం కల్పించాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కోరారు. గొల్ల, కుర్మలకు మంత్రి వర్గంలో, పార్టీ పదవులలో అవకాశం ఇవ్వాలి. గొల్ల, కుర్మలకు ఒక మంత్రి పదవి, ఒక అడ్వైజర్, ఒక ఎమ్మెల్సీ, ఐదు నామినే–టె–డ్ కార్పొరేషన్లు, ఐదు కమిషన్ సభ్యులు, ఒక వర్కింగ్‌ప్రెసిడెంట్, మూడు వైస్ ప్రెసిడెంట్లు–, ఎనమిది ప్రధాన కార్యదర్శులు, ఐదు డీసీసీలు ఇవ్వాలి. తెలంగాణలో గొల్ల, కుర్మలు 28 లక్షలు ఉన్నారు. ఇందులో గొల్లలు 6 లక్షలు, కుర్మలు 22 లక్షలు ఉన్నారు. గొల్లలు, కుర్మలు వేరని దుష్ప్రచారం చేశారు. కానీ గొల్లలు, కుర్మలు ఒక్కటే. గొల్ల, కుర్మల తరపున నేను ఒక్కడినే ఎమ్మెల్యేగా ఉన్నా. గొల్ల, కుర్మలు లేకుండా ఇప్పటి వరకు కేబినెట్ లేదు. ఈసారి కూడా మంత్రి వర్గంలో గొల్ల, కుర్మలకు చాన్స్ ఇవ్వాలి' అని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కోరారు. మాకు జనాభా ప్రకారం అవకాశాలు ఇవ్వాలని పీసీసీ అధ్యక్షుడికి విజ్ఞప్తి చేశాం. సీఎం రేవంత్ రెడ్డిని కూడా కలుస్తాం. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో బీసీలకు న్యాయం జరుగుతుంది కానీ.. గొల్ల, కుర్మలకు కూడా అవకాశాలు ఇవ్వాలి. మా గొల్ల, కుర్మలకు న్యాయం చేస్తామని ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబుకు హామీ ఇచ్చారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ దేశానికి రోల్ మోడల్ అయింది. విద్యా, రాజకీయ, ఉపాధి అవకాశాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే' అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పేర్కొన్నారు.

## జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రుల్లో మార్పులు

**సీతక్కకు నిజామాబాద్ బాధ్యతలు**

**హైదరాబాద్,జూన్ 12(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ ప్రభుత్వం జిల్లా ఇన్‌చార్జి మంత్రులను మారుస్తూ నిర్ణయం తీసుకున్నది. కేబినెట్‌లోకి కొత్తగా తీసుకున్న మంత్రులకు సైతం బాధ్యతలు అప్పగించింది. పాత మంత్రులకు కేటాయించిన జిల్లాలను మార్చింది. మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా గడ్డం వివేక్ వెంకటస్వామి బాధ్యతలు అప్పగించింది. నల్లగొండకు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఖమ్మం జిల్లాకు వాకిటి శ్రీహరి, ఆదిలాబాద్‌కు జూపల్లి కృష్ణారావు బాధ్యతలు అప్పగించింది. నిజామాబాద్ ఇన్‌చార్జిగా సీతక్క, కరీంనగర్‌కు తుమ్మల నాగేశ్వర రావు, మహబూబ్‌నగర్‌కు దామోదర్ రాజనర్సింహా, రంగారెడ్డి జిల్లాకు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, హైదరాబాద్ ఇన్‌చార్జిగా పొన్నం ప్రభాకర్, వరంగల్ జిల్లా ఇన్‌చార్జిగా పొంగులేటి శ్రీనివాస రెడ్డికి బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు.

# సంపాదకీయం

## పార్టీల్లో ప్రజాస్వామ్యం బలపడాలి !

తెలుగుదేశం పార్టీ ఏర్పడిన నాటి నుంచి ఏనాడూ ఏకపక్షంగా వ్యవహరించలేదు. కుటుంబం అదుపులో పార్టీ ఉన్నా ఉమ్మడి నిర్ణయాలు, ప్రజాస్వామ్య విధానాలతో ముందుకు సాగుతోంది. గతేడాది కూటమిగా జనసేన, బిజెపితో కలసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరవాత కూడా తెలుగుదేశం పార్టీ ఏనాడూ ప్రజాస్వామిక గీతను దాటలేదు. లోకేవ్‌ను తన వారసుడిగా పార్టీలో ఎదిగేలా చేస్తున్నా..టిడిపి ఎప్పుడూ ప్రజల పక్షంగానే సాగుతోంది. పవన్ కళ్యాణ్ జనసేన, బిజెపిల కలయికతో ఇప్పుడు ఎపిలో కూటమి ఓ మంచి పాలన అందించగలుగుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ మాత్రం ఇంకా అధిష్టానం అడుగులకు మడుగులు ఒత్తుతూ సాగుతోంది. కాంగ్రెస్ తన విధానాలు మార్చుకోవడం లేదు. పార్టీ సోనియా కుటుంబం కబంధ హస్తాల్లో ఉండడం వల్ల ప్రతి నిర్ణయానికి స్వేచ్ఛగా వ్యవహరించే అవకాశం లేదు. అందుకే సిఎం రేవంత్ రెడ్డి ప్రతి చిన్ని విషయానికి ఢిల్లీకి పరుగెత్తాల్సి వస్తోంది. మంత్రివర్గ విస్తరణ ఏడాదిన్నర దాటిన తరవాత చేపట్టినా, శాఖల కేటాయింపు కూడా మళ్లీ అధిష్టానం నిర్ణయంతో వారి కనుసన్నల్లోనే సాగాయి. బిఆర్‌ఎస్‌లో కూడా కెసిఆర్, కెటిఆర్ నిర్ణయాలే ఫైనల్. వారికీ కాంగ్రెస్‌కు పెద్దగా తేడా ఉండదు. కానీ తెలుగుదేశంలో పోలిట్ బ్యూరో,కార్యవర్గం తదితర ఏర్పాట్లు ఉన్నాయి. భారతదేశం పునాదులే ప్రజాస్వామి క వ్యవస్థపై ఉన్నాయి. రాజకీయ పార్టీలు కూడా ఇదే విధానం అవలంబించి, ప్రజల్లో ఉన్నంతకాలం మనగలుగుతాయి. అలాకాకుండా ఏకపక్ష, నిరంకుశ, కుటుంబ పాలనకు కట్టుబడితే అవి కాలక్రమంలో అంతర్థానం అవుతాయి. తెలుగుదేశం పార్టీని స్థాపించిన స్వర్గీయ ఎన్టీ రామారావు ఓ ఉదాత్త ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన ఉన్నంత కాలం పార్టీని అదే ఆశయంతో నడిపించారు. పార్టీ ఏర్పాటుతో బడుగు, బలహీనవర్గాలకు రాజకీయ ప్రవేశం దక్కింది. ఎందరికో టిడిపి రాజకీయ ఆశ్రయం ఇచ్చింది. రాజకీయాల్లో ఒకప్పుడు పెత్తందారులే ఉండేవారు. ఎన్టీఆర్ వచ్చాక పరిస్థితి మారింది. బడుగు,బలహీన వర్గాలు ఎందరో రాజకీయాంగా ఎదిగారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గతంలో ఎప్పుడూ లేనంతగా మార్పులు తీసుకుని రావడంలో టిడిపి కీలక భూమిక పోషించింది.ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా ప్రజల్లో నిరంతరంగా నిలిచి వారితో కలసి నడిచిన పార్టీగా ఇప్పటికీ టిడిపి ప్రధాన భూమిక పోషిస్తోంది. ప్రధానంగా బడుగు, బలహీన, అణగారిన వర్గాలకు రాజకీయ వేదికగా నిలిచింది. పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం నింపింది. చంద్రబాబు నాయుడు పార్టీ పగ్గాలు అందుకున్నాక కూడా పార్టీని నిరంతరం ప్రజల్లో ఉండేలా చేయడంలో విజయం సాధించారు. ఆ మేరకు కృతకృత్యులు అయ్యారు. ఇది ప్రజల పార్టీ అని నిరూపించడం వెనక ఆయన శ్రమ ఉంది. అలాగే ఏనాడూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోలేదు. తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ కాలం నుంచి నేటి వరకు అధికారంలో ఉన్నా..లేకున్నా ప్రజల్లో నిలవడానికి కూడా కారణం అదే. అంకితభావం కలిగిన కార్యకర్తలు తోడుగా ఉన్నారు. పార్టీలోకి ఎందరో వచ్చినా.. ఎందరో వెళ్లినా, అధికారంలో ఉన్నా, అధికారంలో లేకున్నా పార్టీ మాత్రం ప్రజాస్వామ్య విలువలు చెక్కుచెదరలేదు. ఓ రకంగా చెప్పాలంటే చంద్రబాబు దక్షతకు ఇది నిదర్శనం. దేశంలో ఎన్నో పార్టీలు వచ్చాయి. పోయాయి. ఎందరో తెరమరుగు అయ్యారు. ఎన్నో పార్టీలు ప్రజల నుంచి దూరం అయ్యాయి. అయితే టిడిపి మాత్రం తన ఉనికిని చాటుతూ ప్రజల్లో నిరంతరంగా ఉండేలా ఎప్పటి కప్పుడు తన ప్రణాళికలు మార్చుకుంటూ ముందుకు సాగడంలో నాయకత్వం చేస్తున్న కృషిని అభినందించాల్సిందే. తేడాది మరోమారు టిడిపి అధికారంలోకి వచ్చింది. జగన్ ఐదేళ్ల పాటు ఎంతగా వేధించినా, రాష్ట్రాన్ని పక్కదాని పట్టించి అభివృద్ధిని పక్కన పడేసినా టిడిప తన పోరాటాన్ని వీడలేదు. కాలనుగణంగా ఎన్‌డిఎతో కలసి పోరాడింది. అంతిమంగా ఎపి అభివృద్ధి లక్ష్యంగా ఇప్పుడు అడుగులు వేస్తున్నారు. చంద్రబాబు 14 ఏళ్లు అధికారంలో, ఓ 15 ఏళ్లు విపక్షంలో ఉన్నా.. పార్టీని ఎక్కడా పట్టు సడలకుండా కాపాడుకోగలిగారు. కొందరు నేతలు పార్టీని విడిచి వెళ్లినా పట్టించుకోలేదు. గత ఐదేళ్లలో జగన్ చంద్రబాబునే టార్గెట్ చేసి,టిడిపిని అణచివేయాలని చూశారు. కేసులతో నేతలను జైల్లో వేయించారు. అలాగే అనేక రకాలుగా విధ్వంస పాలన చేసారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను పట్టించుకోలేదు. ఇదంతా విపక్షాల దుష్ప్రచారంగా ప్రచారం చేశారు. అయినా టిడిపి ఎక్కడా చెక్కుచెదరలేదు. తన పట్టును వీడలేదు. అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేసింది. ప్రజల్లో విశ్వాసం కలిగించింది. ఓ రకంగా చెప్పాలంటే ప్రాంతీయ పార్టీల్లో గట్టిగా నిలబడ గలిగిన పార్టీల్లో తెలుగుదేశం ముందుంటుంది. కానీ తెలంగాణలో బిఆర్‌ఎస్ నిత్యం సంక్షోభాలతో సాగుతోంది. కేవలం అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే నేతలు వెన్నంటి ఉన్నారు. కెసిఆర్ నిరంకుశ విధానాలు ఆ పార్టీని దెబ్బతీసాయి. ఈ విధానాలపై ఇప్పటికీ ఆత్మవిమర్శ చేసుకోవడం లేదు. జగన్ లాగే అప్పులు చేసి, రాష్ట్రాన్ని దివాళా తీయించారు. ప్రజలు ఆదరించి అక్కున చేర్చు కుంటే కేసిఆర్ వారికే పంగనామాలు పెట్టి, పాలనలో దొరలపోకడలను చొప్పించి, నిరంకుశ విధానాలను అనుసరించారు. ప్రజలు ఇలాంటి పార్టీ మనకొద్దని ఎన్నికల్లో ఓడించారు. కానీ అధికారం చేపట్టిన కాంగ్రెస్ కూడా తన విధానాలు మార్చుకోకుండా ఏడాదిన్నరలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను మూటగ్టటుకుంది. ప్రజాస్వామ్యబద్ధంగా ఉన్న బిజెపిలో మోడీ నిరంకుశ విధానాలతో పార్టీని దిగజార్చారు. ఎన్‌డిఎ పక్షాలతో ఇప్పుడు ఆ పార్టీ నిలబడ్డా.. అవే విధానాలను మోడీ కొనసాగిస్తే..బిజెపిని కూడా ప్రజలు దూరం చేసుకుంటారని. మోడీ ద్వయం అనుసరించిన నిరంకుశ విధానాల కారణంగా గతేడాది ఎన్నికల్లో గట్టి పోటీని ఎదుర్కోవాల్సి వచ్చింది. కాంగ్రెస్ ముక్త భారత్ నినాదంతో ప్రజలను పట్టించుకోక పోవడంతో ప్రజలు మోడీకి కూడా చెక్ పెట్టేంత పని చేసారు. ఇదో హెచ్చరికగా మోడీ గుర్తించాలి. తాము కోరుకున్న 400 సీట్ల లక్ష్యం సాధించడం లో వెనుక బడడమే గాక, విపక్షాల నుంచి గట్టి పోటీని ఎదుర్కోవలసి వచ్చింది. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలు. ప్రజల ఆకాంక్షలను పట్టించుకోని ఏ పార్టీ అయినా మట్టి కరవక మానదు. తాత్కాలిక ఉద్రేకాలతో ప్రజలు ఎల్లకాలం దీవించరు. దేశం కావచ్చు, రాష్ట్రం కావచ్చు ప్రజాస్వామ్య బద్ధంగా పాలన సాగాలి.

## విమాన ప్రమాదంపై పవన్ దిగ్భ్రాంతి

హైదరాబాద్,జూన్12(జై భీమ్ న్యూస్):

అహ్మదాబాద్‌లో చోటు చేసుకున్న విమాన ప్రమాదంపై ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించారు. ఈ ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. ఇది ఊహించలేని ఘటన అని, దేశమంతా బాధిత కుటుంబాలకు అండగా నిలబడాల్సిన సమయమని అన్నారు. అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానం కుప్పకూలిపోవడం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలుపుతూ.. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని పేర్కొన్నారు. గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. క్షతగాత్రులకు బలం చేకూరాలని, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# యూపిఐ పేమెంట్లపై పన్ను బాదుడు

**దుమారం చెలరేగడంతో వెనక్కి తగ్గిన కేంద్రం**

**భాగస్వామ్య పక్షాల ప్రభావం లేకుండా మోడీ నిర్ణయాలు**

న్యూఢిల్లీ,జూన్12(జై భీమ్ న్యూస్):

మోడీ గత పదేళ్ల ప్రభుత్వానికి, ఎన్‌డిఎ పక్షాలతో మద్దతుతో నడుస్తున్న ఏడాది పాలనకు పెద్దగా తేడా కనిపించడం లేదు. తనదోవన తాను నడుస్తున్నారు. దేశంలో అనేకానేక సమస్యలు ఉన్నా వాటిని పట్టించుకోవడం లేదు. జూన్ 9 నాటికి ఎన్‌డిఎ ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకుంది. మద్దతు ఇస్తున్న ప్రధాన పార్టీల్లో టిడిపి,జెడియూ లు తమ స్వలాభం కోసం పనిచేసు కుంటున్నారు. నితీశ్ కేవలం బీహార్ వ్యవహారాలకే పరిమితం అయ్యారు. వచ్చే ఎన్నికల్లో గులవడం కోసం కేంద్రం నుంచి పనులు చేయించుకునే పనిలో పడ్డారు. అలాగే చంద్రబాబు కూడా ఎపిని పునరుద్దరించుకునే పనిలో అనేకానేక పథకాలు, నిధుల విడుదల కోసం పనిచేసుకుంటున్నారు. పోలవరం, అమరావతి, బనకచర్ల వంటి ప్రాజెక్టులను పట్టాలకెక్కించుకునే పనిలో ఉన్నారు. ఈ ఇద్దరికీ ఉమ్మడిగా దేశం గురించి ఆలోచించి మోడీని డైరెక్ట్ చేసేంతగా దృష్టి పెట్టడం లేదు. యూపిఎ పేమెంట్లపై ట్యాక్స్ విధించాలన్న దుమారం చెలరేగింది. దీనిని కేంద్రం ఖండించినా ఎక్కడో నిప్పులేనిదే పొగరాదు. దీనిపై తాత్కాలికంగా నిర్ణయం వాయిదా వేసి ఉంటారు. ఇలాంటి వాటిపైనా డబ్బులు గుంజాలనే ఆలోచనలో మోడీ ఉన్నారు. ఇప్పటివరకు యూపీఐ మీద ఎలాంటి ఛార్జీలను విధించడం లేదు. అయితే త్వరలోనే ఈ లావాదేవీలపై కూడా ఛార్జ్‌లను వసూలు చేయాలని కేంద్రం భావిస్తున్నట్టు- వార్తలు వచ్చాయి. ఆ వార్తలను తాజాగా ఆర్థిక శాఖ ఖండించింది. డిజిటల్ లావాదేవీలను నిర్వహించడం వల్ల ఖర్చులు పెరుగుతున్నాయని బ్యాంకులు, చెల్లింపు సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దీంతో వీరికి సహకరించేందుకు మర్చెంట్ డిస్కౌంట్ రేట్‌లను వసూలు చేయాలని కేంద్రం ఆలోచిస్తోందని వార్తలు వచ్చాయి. అయితే ఆ వార్తలు కేవలం ఊహాజనితాలని, ఛార్జీలు వసూలు చేసే ఆలోచన లేదని ఆర్థిక శాఖ తెలిపింది. యూపీఐ ద్వారా 3000 రూపాయల పైచిలుకు చెల్లింపులు జరిగితే ఎండీఆర్ ఛార్జీలను వసూలు చేస్తారని జాతీయ మీడియా పేర్కొంది. నిజానికి 2020 నుంచి జీరో ఎండీఆర్ పాలసీ అమల్లో ఉంది. ఇలాంటి వాటిపై ప్రజ్లో ఆందోళన వస్తున్నా టిడిపి లాంటి పార్టీ కూడా పట్టించుకోవడం లేదు. ఎన్‌డిఎకు మద్దుతగా ఉన్నామన్న విషయం మరచిపోయారేమో. తెలుగుదేశం, జనతాదళ్ యునైటెడ్ పొత్తుతో మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మోడీ ఇలాంటి నిర్ణయాలపై భాగస్వామ్య పక్షాలతో చర్చించడం లేదు. చంద్రబాబు, నితీశ్ కుమార్‌లు కూడా వీటిని అడగడం లేదు. తెలుగుదేశం, జెడి(యు) పార్టీలకు ఎన్‌డిఎ ప్రభుత్వంలో అత్యున్నత భాగస్వామ్యం పొందే అవకాశం లభించింది. ఈ అవకాశం అన్నిప్రాంతీయ పార్టీలకు లభించలేదు. గత సార్వత్రిక ఎన్నికల్లో అనూహ్య పరిణామాలు తలెత్తడంతో ప్రస్తుతం బిజూ జనతాదళ్, బహుజన సమాజ్, జననాయక్ జనతా,టిఆర్‌ఎస్, అన్నాడిఎంకె ఈ ఐదు ప్రాంతీయ పార్టీల ఉనికి దెబ్బతింది. ఇవి తిరిగి కోలుకుంటాయన్న నమ్మకం కూడా కలగడం లేదు. ఈ పార్టీలన్నీ పార్లమెంట్‌లో తమ గొంతు వినిపించే అవకాశాన్ని కోల్పోయాయి. ఈ పార్టీలన్నీ ఒకప్పుడు ముఖ్యమంత్రులను,ఒకానొక సందర్భంలో పార్లమెంట్ కు విశేష సంఖ్యలో ఎంపిలను పంపించినవేనని గుర్తించాలి. 1997లో బిజూ జనతాదళ్ ఆవిర్భవించింది. అప్పటి నుంచి ఎలాంటి ఎదురీత లేని పార్టీ ఇప్పుడు పార్లమెంట్‌లో తన ప్రాతినిధ్యం అన్నది లేకుండా పోయింది. మొట్టమొదటిసారి 2009 తరువాత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్టీ మెజార్టీ సాధించుకోలేకపోయింది. గత 24 ఏళ్లుగా తిరుగులేని ముఖ్యమంత్రిగా నెగ్గుకుంటూ వచ్చిన నవీన్ పట్నాయక్ ఇప్పుడు పక్కకు తప్పుకోవలసి వచ్చింది. ప్రాంతీయ పార్టీల్లో ఒకప్పుడు మిగతా పార్టీలన్నిటినీ తుడిచిపెట్టేసిన బిజూ జనతాదళ్ పార్టీ ఇప్పుడు ఈ ఏడాది ఒక్క సీటు కూడా సాధించలేని స్థితికి దిగజారిపోయింది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతికి చెందిన బహుజన్ సమాజ్ పార్టీది కూడా ఇదే పరిస్థితి. ఒకప్పుడు దళితుల గొంతుగా గుర్తింపు పొందిన బిఎస్పీ ఉత్తరప్రదేశ్‌లో తన పట్టును కోల్పోయే పరిస్థితి దాపురించింది. హర్యానాలో ఉత్తర ఎగువ నియోజక వర్గంలో జననాయక్ జనతా పార్టీ కూడా రాష్ట్రంలోని తనకున్న పది స్థానాలను కోల్పోయింది. ఇంకా దక్షిణాదిలో తమిళనాడుకు చెందిన ఆల్ ఇండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం (ఎఐఎడిఎంకె)ను అగ్రనటుడు, ఎంజిఆర్ స్థాపించగా, తరువాత నటి జయలలిత సారథ్యం వహించారు. ఆమె ఉన్నంతకాలం పార్టీ బాగా నడిచింది. ఆటుపోట్లను ఎదుర్కొంది.. కానీ ఇప్పుడా పార్టీకి మనుగడ లేనట్టుగానే భావించాలి. ఇక తెలంగాణలోనూ దశాబ్దం పాటు పాలించిన కెసిఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా ఓటమి చెందారు. ఆరు నెలల వ్యవధిలో వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో 17 ఎంపి సీట్లలో ఒక్కటి కూడా గెలవలేదు. ప్రజల్లో పునాది వేసుకుంటే తప్ప నిలబడవని గుర్తించాలి. టిడిపి అలాకాకుండా ప్రజలతో నిరంతరాయంగా పెనవేసుకుని ముందుకు సాగేలా చేసుకోవడం వల్లనే నిలబడ గలిగింది. తన ప్రజాస్వామ్య మూలాలను ఎక్కడా వదులుకోకపోవడం వల్లనే ఇది సాధ్యం అయ్యింది. అందువల్ల కేంద్రంలో కీలకంగా ఉన్నందున, ప్రజావ్యతిరేక నిర్ణయాలను అంతర్గతంగా చర్చించాలి. జిఎస్టీ వంటి బాదుళ్లపైనా చర్చించాలి. అలాగే యూపిఎ పేమెంట్లపైనా చర్చించాలి. అప్పుడే చంద్రబాబుకు విలువ పెరుగుతుంది. భాగస్వామ్య పక్షాలు పట్టుబిగిస్తేనే ప్రజాస్వామ్య వ్యతిరేక నిర్ణయాలపై మోడీ వెనకడుగు వేస్తారు.




## మోగిన బడిగంటలు

**ముగిసిన వేసివి సెలవులు**

**తెరుచుకున్న స్కూళ్లు**

హైదరాబాద్,జూన్12(జై భీమ్ న్యూస్):




బడి గంటలు మోగాయి. ఎండలు తగ్గకున్నా వాతావరణం మాత్రం చల్లబడింది. జూన్ 12 కావడంతో స్కూళ్లు తెరుచుకున్నాయి. వేసవి సెలవులు ముగియడంతో కొత్త అందాలు సంతరించుకొన్నాయి. తెలుగు రాష్ట్రాల్లోపాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. వేసవి సెలవుల అనంతరం గురువారం నుంచి తెరుచుకున్నాయి. చిన్నారుల రాకతో ఏపీ, తెలంగాణల్లోని విద్యాసంస్థల వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఏపీ ప్రభుత్వం నేటి నుంచే 'తల్లికి వందనం' నిధులను జమచేయనుంది. తొలిరోజునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేయనున్నారు. నెలన్నర నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ చిన్నారుల కిలకిల రావాల ఆనందహేల గలగలా సవ్వడి చేసింది. అడుగులో అడుగు వేస్తూ బాల సైనికులు బడి ఒడిలోకి అడుగుపెట్టారు. వేసవి సెలవుల తర్వాత రాష్ట్రంలోని 41 వేల స్కూళ్లు, గురుకులాలు, వసతిగృహాలు గురువారం తెరుచు కొన్నాయి. దీంతో దాదాపు 60 లక్షల మంది విద్యార్థులు తిరిగి బడిబాటపట్టనున్నారు. ఇన్నాళ్లు సెలవుల మజాను ఆస్వాదించి.. ఆటలు పాటలతో గడిపిన చిన్నారులంతా సోమవారం నుంచి చదువుల ప్రపంచంలోకి అడుగుపెట్టనున్నారు. నేపథ్యంలో ప్రభుత్వ బడులను మరింత బలోపేతం చేసే, విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు పాఠశాల విద్యాశాఖ పటిష్ఠ కార్యాచరణను సిద్ధం చేసింది. నూతన విద్యాసంవత్సరం లో చేపట్టే కార్యక్రమాలతో పాఠశాల విద్య, సమగ్ర శిక్ష, స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ (సైట్)లకు అధికారులు వేర్వేరు ప్రణాళికలను రూపొందించారు.

## ఢిల్లీని ఠారెత్తిస్తున్న ఎండలు

**52 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వెల్లడి**

దేశంలోకి రుతుపవనాలు ప్రవేశించి చాలా రోజులైంది. అలాగే జూన్ మాసం కూడా సగం రోజులైపోతుంది. కానీ ఉష్ణోగ్రతల్లో మాత్రం మార్పు రాలేదు. కొన్ని రాష్ట్రాల్లో వర్షాలు దంచికొడుతుంటే.. ఇంకొన్ని రాష్ట్రాల్లో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. తీవ్ర వడగాలులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా దేశ రాజధాని ఢిల్లీలో భానుడు భగభగ మండిపోతున్నాడు. ఢిల్లీలో ప్రస్తుతం 52 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో ఢిల్లీ, పంజాబ్‌లో కేంద్ర వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. పగలు ఎండలు ఎక్కువగా ఉంటాయని.. సాయంత్రం మాత్రం ఉపశమనం లభించొచ్చని ఐఎండీ తెలిపింది. అంతేకాకుండా సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని పేర్కొంది.వేడిగాలులతో జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లే అవకాశం ఉందని పేర్కొంది. చిన్న పిల్లలు, వృద్ధులు పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అత్యవసర పరిస్థితులైతే తప్ప బయటకు వెళ్లొద్దని హెచ్చరించింది. ఉత్తరాది రాష్ట్రాల్లో ఎండలు మండిపోతుంటే.. దక్షిణాది రాష్ట్రాల్లో మాత్రం భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. రుతుపవనాలు చురుకుగా ఉన్నాయని ఐఎండీ అంచనా వేసింది. ఈ వారంలో ఆయా రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది. జూన్ 20 నాటికి హిమాచల్ ప్రదేశ్‌కు, జూన్ 27 నాటికి పంజాబ్‌కు రుతుపవనాలు చేరుకుంటాయని అంచనా వేసింది. ఇక ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున మధ్యాహ్నం సమయంలో ప్రజలు ఇంటి లోపలే ఉండాలని, కఠినమైన కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, నీరు ఎక్కువగా తాగాలని, తలతిరగడం, అలసట, గుండె కొట్టుకోవడం వంటి వడదెబ్బ లక్షణాల కోసం జాగ్రత్తగా ఉండాలని ఆరోగ్య అధికారులు ప్రజలను కోరారు.

## రైతులకు అండగా ప్రభుత్వం

**దిగుబడులతో రైస్‌బౌల్‌గా తెలంగాణ**

హైదరాబాద్,జూన్12(జై భీమ్ న్యూస్) :

తెలంణ వ్యవసాయం గాడిన పడుతోంది. అన్నదాతకు అన్ని విధాలుగా అండ దొరికిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వారిని ముందుకు నడిపించేదిగా ఉంటోంది. తెలంగాణ దేశానికి రైస్‌బౌల్‌గా మారిందని ఇటీవలే మంత్రి తుమ్మల ప్రకటించారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఇంకా రైతులు ఆందోళన చేస్తూనే ఉన్నారు. మృగశిర ప్రవేశించి మళ్లీ నాట్లు పడుతున్న వేళ ఇంకా ధాన్యం కొనుగోళ్లు పూర్తి కాలేదు. అయితే రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు జరిగినా ఇంకా ధాన్యం వస్తూనే ఉంది. ఇదంతా కూడా పెరిగిన ధాన్యం దిగబడులకు నిదర్శనంగా చూడాలి. వ్యవసాయాభివృద్ధిలో తెలంగాణ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నది. ఇటీవల వరి సదస్సులో మంత్రి చేసిన ప్రకటన ఇందుకు నిదర్శనంగా చూడాలి. ఉచిత విద్యుత్ వంటి చర్యలు ధాన్యం దిగుబడులకు నిదర్శనంగా చూడాలి. అయితే ధాన్యం చేతికొచ్చే సమయంలో కొనుగోళ్లలో గట్టి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. సిఎం రేవంత్ రెడ్డికి రైతుల పట్ల ఉన్న ప్రేమ, వ్యవసాయం పట్ల ఉన్న అవగాహన వల్ల తెలంగాణ రైతాంగానికి మంచిరోజులు రానున్నాయి. అప్పుడే తెలంగాణ వ్యవసాయ విధానం దేశానికి ఆదర్శంగా మారుతుంది. ఇప్పటికే రైతులకోసం పలు కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం రైతు పండించిన పంటకు మద్దతు ధర దక్కేందుకు వీలుగా వ్యవసాయ విధానాన్ని రూపొందించి ముందుకు సాగాలి. వ్యవసాయంలో లాభాలు రావాలంటే ప్రధానంగా కరెంట్, నీళ్ళు, రైతుకు దన్నుగా నిలువడం, వారిలో మేమున్నామనే ధైర్యాన్ని వ్వడం అవసరం. ఇటీవల ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదని కొన్ని చోట్ల ఆందోళనలు కూడా జరిగాయి. దేశానికే అన్నం పెట్టే స్థితికి తెలంగాణ చేరిందన్న ప్రచారం కన్నా..రైతులు ఆర్థికంగా నిలదొక్కుకున్నారన్న పరిస్థితి రావాలి. పండించిన పంటలకు ప్రభుత్వమే జవాబుదారీగా ఉంటే మరీ మంచిది. అందరూ ఒకే పంట వేయడంతో డిమాండ్ లేక పంటకు సరైన ధర రాదు. రైతు తన భూమిలో వివిధ రకాల పంటలు వేసినట్లయితే డిమాండ్ పెరిగి ధరకూడా ఎక్కువ వస్తుందని ప్రభుత్వం వాదిస్తోంది. పంటమార్పిడి నియంత్రిత పద్ధతిలో పంటలు సాగుచేసేందుకు పటిష్ఠ ప్రణాళిక రూపొందించాలి. రైతుకు అండగా రాష్ట్రస్థాయి వరకు అనేక రకాలుగా రైతులకు భరోసా ఇచ్చేలా కార్యక్రమాలు చేపట్టాలి.

## ఇదొక ఘోర విషాద ఘటన

**సంతాపం ప్రకటించిన విదేశాంగ శాఖ**

అహ్మదాబాద్,జూన్12(జై భీమ్ న్యూస్):

అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాద దుర్ఘటనపై కేంద్ర విదేశాంగ శాఖ ప్రకటన చేసింది. ఈ ప్రమాదంలో చాలా మంది మరణించినట్లు- వెల్లడించింది. అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఘటన మాటలకందని పెను విషాదం. ఇప్పటివరకు ఉన్న అప్‌డేట్ ప్రకారం ఇందులో చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. మృతుల్లో ఎక్కువ మంది విదేశీయులు ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ తెలిపారు. ఘటనకు సంబంధించిన అప్‌డేట్స్‌ను సంబంధిత శాఖకు ఎప్పటికప్పుడు పంచుకుంటాయని పేర్కొన్నారు. ప్రాణ నష్టంపై ఇప్పుడు కచ్చితమైన అంచనాకు రాలేమని, పూర్తి వివరాలకు మరికొంత సమయం పడుతుందని ఆయన తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఏఐ-171 విమానం కాసేపటికే కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో అందులో 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 169 మంది భారతీయులు.. 53 మంది బ్రిటన్ పౌరులు. ప్రయాణికుల్లో గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపానీ కూడా ఉన్నారు. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

# అవినీతి అక్రమాల సామ్రాజ్యంపై నిజాయితీ జెండా పాతిన రేవూరి



**మచ్చలేని మంచి మనసున్న నేత రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రజల గుండెల్లో చెరిగిన ముద్ర వేసుకుంటున్న రేవూరిని చూసి ఓర్వలేని వ్యక్తులు తప్పుడు ప్రచారాలు**

**తప్పుడు ప్రచారాలను ప్రజలే తిప్పికొడతారు.**

**పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఒకటే....**

**పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ ఆత్మకూర్**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

పరకాల నియోజకవర్గంలో అవినీతి, అక్రమాలు,దాడులు, దౌర్జన్యాలు, భూకబ్జాలతో భయభ్రాంతులకు గురవుతున్న పరకాల ప్రజలకు నేను మీకు అండగా ఉంటాను అవినీతిని అంతం చేస్తామని పంతం పట్టిన రేవూరి ప్రకాష్ రెడ్డిని 15 పక్షం రోజులనే ఎమ్మెల్యేగా గెలిపించారని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ అన్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలో మండల యూత్ అధ్యక్షుడు సందీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ హాజరై మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో కరుడుగట్టిన భూకబ్జాదారులను, కమ్యూనిస్టులను మట్టికరిపించి ముచ్చటగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అక్కడి ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. గూండాయిజం రౌడీయిజం అంతం చేసి అభివృద్ధి చేసి నియోజకవర్గనికి ప్రభుత్వ నుంచి కోట్లాది రూపాయల నిధులు తెచ్చి ఆదర్శంగా అభివృద్ధి చేసిన చరిత్ర రేవూరి ప్రకాష్ రెడ్డి దని అన్నారు. నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే ఆత్మకూరు మండలంలోని రెండు గ్రామాలు పెంచికలపేట, కామారం ఎస్సీ కార్పొరేషన్ నుంచి దళితులకు వ్యవసాయ భూములను,అనేక సంక్షేమ పథకాలు అందించిన చరిత్ర ఎమ్మెల్యే రేవూరి కుంది. గత పది సంవత్సరాలుగా పరకాల నియోజకవర్గంలో టిఆర్ఎస్ నేతల అరాచకాలు,అక్రమాలు భూకబ్జాలు దాడులు దౌర్జన్యాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న సమయంలో నేను మీకు అండగా ఉంటా అభివృద్ధి చేస్తానని ముందుకు వచ్చిన నేత రేవూరి ప్రకాష్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి పరకాల నియోజకవర్గంలో ఆదర్శంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం నుంచి 200 కోట్ల నిధులతో ఇంటిగ్రేటెడ్ స్కూలును నిర్మాణం చేయడంతో పాటు కోట్లాది రూపాయలతో సిమెంటు రోడ్లు,బిటి రోడ్లకు నిధులు తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యే రేవూరి కే దక్కుతుందన్నారు. అవినీతిపరులను తన చింతకు రాకుండా పార్టీలకు అతీతంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ అందిస్తున్న ఘనత రేవూరి దే అన్నారు. నీతి నిజాయితీగా ఉన్నవారికి అండగా నిలుస్తూ పరకాల నియోజకవర్గ ప్రజల ఆదరభిమానాలను చూడగొంటున్నారు. ఓరువలేని ప్రతిపక్షాలు, కొందరు వ్యక్తులు పదవులు కోల్పోయిన కొందరు కుట్ర చేసి తప్పుడు ప్రచారాలు చేస్తే పరకాల నియోజకవర్గంలోని ప్రజలు తిప్పికొడతారన్నారు. పరకాల నియోజకవర్గంలో ఏ వర్గం లేకుండా అందరూ ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అందరి నేతల మాట ఒకటే ఒకే బాటగా సాగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్యామ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అల్లం శ్రీరామ్,వివిధ మండలాల అధ్యక్షులు అప్పం కుమారస్వామి, దొమ్మటి కృష్ణకాంత్, మండల ఉపాధ్యక్షులు రాఘవ, రాజకుమార్ ప్రధాన కార్యదర్శి వినయ్, వెంకటేష్ నాయకులు సుమన్, నాగరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులు కాపాడాలి

**భావి భారత పౌరులు ఉండాల్సింది పనిలో కాదు... బడిలో..**

**బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి**

**బాలసంఘం, ఏఐవైఎఫ్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

బాలల ప్రాథమిక హక్కులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులతోపాటు సమాజంపై ఉన్నదని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర, బాలసంఘం కన్వీనర్ షేక్ మహమూద్ లు తెలిపారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవంను పురస్కరించుకుని బాలసంఘం మరియు ఏఐవైఎఫ్ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం - భావి భారత పౌరులు ఉండాల్సింది పనిలో కాదు బడిలో అనే నినాదంతో చిన్నారులతో కలిసి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర, బాలసంఘం కన్వీనర్ షేక్ మహమూద్ లు మాట్లాడుతూ మన దేశంలో 14 సంవత్సరాలు లోపు బాల బాలికలతో ఎలాంటి పనులు చేయకూడదని బాల కార్మిక వ్యతిరేక చట్టాన్ని 1986లో దేశంలో తీసుకురావడం జరిగిందన్నారు. వారిని నిర్బంధంగా బడిలో చేర్పించాలని, నిర్బంధ విద్య ప్రవేశపెట్టడం, బాలల పోషణకు, వారి మానసిక, శారీరక పెరుగుదలకు ఉపయోగపడే ఆహారాన్ని అందించడం లాంటి చర్యలు చేపట్టడం, వారు చేస్తున్న సంస్థల్లో యజమానుల నుండి పెనాల్టీ రూపంలో వసూలు చేసి బాల కార్మికుల ఆర్థిక పరిస్థితి మెరుగుపరుచుటకు అందించాలని చట్టంలో పేర్కొనటం జరిగిందన్నారు. రెవెన్యూ, కార్మిక శాఖలు పర్యవేక్షిస్తూ బాల కార్మిక కుటుంబాలలో అవేర్నెస్ తీసుకొస్తూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు పనిచేయాలని వారు డిమాండ్ చేశారు. బాలల ప్రాథమిక హక్కులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులతోపాటు సమాజంపై ఉన్నదని వారు అన్నారు. బాలలకు జీవించే హక్కు, విద్యాహక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్యపై హక్కులు ఉన్నాయని అన్నారు. సామాజిక పరిస్థితులపై మాతృమూర్తులు అవగాహన పెంపొందించుకుని బిడ్డలను సరైన రీతిలో పెంచినప్పుడే శక్తివంతులైన పౌరులుగా తీర్చిదిద్దబడతారని అన్నారు. ఏ సమాజమైతే మానవ హక్కుల్లో భాగంగా బాలల హక్కులకు భద్రత కల్పిస్తుందో ఆ సమాజమే ఉన్నత సమాజమని వారు ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా హిమాయత్ నగర్ మండల విద్యాశాకాదికారి సుమన్ మాట్లాడుతూ బాల కార్మికులు పేదరికం వల్ల పిల్లలు తమ మనుగడ కోసమే కాకుండా తమ కుటుంబ అవసరాల కోసం పనిచేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఇందుకు మూల్యంగా వారి శారీరక, మానసిక పెరుగుదల సక్రమంగా ఉండదన్నారు. వారిలో సహజంగా ఉన్న నైపుణ్యాలు, సామర్థ్యాలు నశిస్తాయని. తల్లితండ్రులు యజమానుల దగ్గర తీసుకున్న అప్పు కోసం పిల్లలని తాకట్టు పెట్టుట వలన వారితో వెట్టిచాకిరీ చేయిస్తున్నారన్నారు. అదేవిధంగా పెద్దలు చేయాల్సిన పనుల్లో పిల్లలకు తక్కువ వేతనం వెచ్చించి పని చేయించుకోవచ్చని వారిని నియమించుకుంటారని, పిల్లలను పనిలో పెట్టుకోవడాన్ని సమాజం వ్యతిరేకించిన నాడే దీనికి పరిష్కార మార్గం దొరుకుతుందని వారు అన్నారు. బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా పౌరులంతా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి, కిషోర్, ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు మాజీద్ అలీఖాన్, సాయి భగత్, వంశీ, భరత్. పాల్గొన్నారు.




# మధ్యాహ్న భోజన పథకాన్ని పాఠశాలల్లో పకడ్బందీగా అమలు చేయాలి

**మండల స్థాయిలో మధ్యాహ్న భోజన పథకం పర్యవేక్షణకు కమిటీలు వేయాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో వివిధ శాఖల అధికారులతో మధ్యాహ్న భోజన పథకం అమలుపై సమీక్షా సమావేశం**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో మధ్యాహ్న భోజన పథకం అమలుపై విద్యాశాఖ, డిఆర్డిఓ, వైద్య ఆరోగ్య, ఫుడ్ సేఫ్టీ తదితర శాఖల అధికారులతో స్టీరింగ్, మానిటరింగ్ కమిటీ జిల్లాస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం అమలుకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. జిల్లాలోని 470 పాఠశాలల్లో సుమారు 24, 360 మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం పథకాన్ని స్వీకరిస్తున్నారని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ పథకం అమలు తీరును గురించి అధికారులతో కలెక్టర్ ప్రావీణ్య సమీక్షించారు. జిల్లాలో 324 పాఠశాలలకు వంట గదిలో అందుబాటులో ఉన్నాయని, ఇంకా 146 పాఠశాలలకు వంట గదిల నిర్మాణం జరగాల్సి ఉందన్నారు. వంట గదుల నిర్మాణంపై ప్రతిపాదనలను త్వరగా పంపించాలని డిఆర్డివో మేన శ్రీనును కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో కావలసిన వంట సామగ్రిని 50 లక్షల రూపాయలకు వెచ్చించినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని 97.37% విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయడంతో పాటు వారికి కావలసిన నులిపురుగుల నివారణ మాత్రలు, ఐరన్(ఐ ఎఫ్ ఏ) మాత్రలను ఇవ్వడం జరిగిందన్నారు. మధ్యాహ్న భోజనం వంట కార్మికులకు కనీసం మూడు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలను నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్యను ఆదేశించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో కిచెన్ గార్డెన్ ను ఏర్పాటు చేయాలని ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనం వండేందుకు గ్యాస్ కనెక్షన్లను ఇచ్చి సిలిండర్లను సరఫరా చేయాలని పౌరసరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. అన్ని పాఠశాలల్లో కనీసం మూడు నెలలకోసారి ఆహార పదార్థాల నాణ్యత పరీక్షలను నిర్వహించాలని ఫుడ్ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు. మండల స్థాయిలో మధ్యాహ్న భోజనం పథకం పర్యవేక్షణకు స్టీరింగ్, మానిటరింగ్ కమిటీలను అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# అడిషనల్ డీసీపీ రాయల ప్రభాకర్ రావును సన్మానించిన డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ ఆచార్య గాదే సమ్మయ్య



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

రాయల ప్రభాకర్ రావు అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ లాండ్ ఆర్డర్ అండ్ ట్రాఫిక్ వరంగల్ కమిషనరేట్ గా పదవి బాధ్యతలు చేపట్టినందుకుగాను, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మసుటికల్ సైన్స్ ఆచార్య గాదే సమ్మయ్య డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ కాకతీయ యూనివర్సిటీ, పోలీస్ హెడ్ క్వాటర్స్ హానుమకొండలో పుష్పగుచ్ఛము, శాలువతో సన్మానించి బుద్ధుని చిత్రపటంతో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గాదె సమ్మయ్య మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ పూర్వ విద్యార్థి ప్రభాకర్ రావు అడిషనల్ డిప్యూటీ కమిషన్ ఆఫ్ పోలీస్ లా అండ్ ఆర్డర్ అండ్ ట్రాఫిక్ వరంగల్ కమిషన్ రేట్ గా రావడం కాకతీయ యూనివర్సిటీకి ఎంతో గర్వకారణమని, కాకతీయ యూనివర్సిటీలో ఎంఏ చదువుతున్న 1991 రోజులలో సబ్ ఇన్స్పెక్టర్ గా ఎంపికయ్యారు ఉమ్మడి జిల్లా వరంగల్ లో ముఖ్యంగా మట్టెవాడ పోలిస్టేషన్లో ఎక్కువ కాలం పని చేశారు. వర్ధన్నపేట, ధర్మసాగర్ మండలాలలో 26 సంవత్సరాలు ఇదే ఉమ్మడి వరంగల్ జిల్లాలో సేవలందించారు. రాయల ప్రభాకర్ రావు అంబేద్కరైట్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భావజాలం కలిగిన వ్యక్తి, అంబేద్కర్ స్ఫూర్తిగా తీసుకున్న వ్యక్తిఅని, ఏ రోజు అదృష్టమును నమ్ముకోలేదని, కష్టమును మాత్రమే నమ్ముకుని పైకి వచ్చిన వ్యక్తి అని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సెంటర్ కాకతీయ యూనివర్సిటీ డైరెక్టర్ గా పనిచేసిన కాలంలో తిరిగి పూర్వ వైభవం తీసుకురావడానికి సలహాలు ఇచ్చిన వ్యక్తి తన అనుభవాలను నాతో ఈ విధంగా పంచుకున్నారు. విద్యార్థిని, విద్యార్థుల యొక్క తలరాతలు విద్యార్థుల పైనే ఆధారపడి ఉంటాయని, తలరాతలు నమ్ము కుంటూ కష్టపడి చదవకపోతే మనము ముందుకెళ్లలేమని, మనం ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క విద్య విధానమును మాత్రమే నమ్ముకోవాలి, విద్య విధానం ద్వారా మనము దేనినైనా సాధించవచ్చు ఆ విద్యనే మన యొక్క తలరాతలను మార్చుతుందని, ప్రతి మనిషి సైంటిఫిక్ గా ఎదగాలని, మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని, ప్రభాకర్ రావు ఆచార్య గాదె సమ్మయ్య డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీతో పంచుకున్నారు. ఆ తర్వాత సర్కిల్ ఇన్స్పెక్టర్ గా మహబూబాబాద్, మట్టేవాడ మహిళా పోలీస్ స్టేషన్, గీసుగొండ సర్కిల్ ఇన్స్పెక్టర్, పదవి బాధ్యతలు నిర్వహించారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా వరంగల్, నిజాంబాద్ ట్రాఫిక్, ఆర్మూర్ ఏసిపి లా అండ్ ఆర్డర్, జగిత్యాల అడిషనల్ ఎస్పీగా ఆసిఫాబాద్ కూడా పనిచేశారు. ప్రస్తుతము వరంగల్ కమిషనరేట్ అడిషనల్ డిప్యూటీ కమిషనర్ గా పదవి బాధ్యతలు చేపట్టినందుకుగాను, ఆచార్య గాదే సమ్మయ్య డీన్ ఫ్యాకల్టీ ఫార్మసీ సన్మానించినందుకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.

# లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

ఈ నెల 14న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈ నెల 14న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుంది అని తెలిపినారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లాలోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు, ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుంది. కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది అని పోలీస్ కమిషనర్ తెలియజేయడం జరిగింది.

# విధులకు ఆటంకపరుస్తూ దుర్భాషలాడిన ముగ్గురు యువకులపై కేసు నమోదు

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

హన్మకొండ ట్రాఫిక్ పోలీసులు నిన్నటి రోజున కేయూ జంక్షన్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో మద్యం సేవించి వాహనం నడిపి ట్రాఫిక్ పోలీసులకు సాయి కుమార్ అనే యువకుడు పట్టుబడటంతో ట్రాఫిక్ పోలీసులు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుంటున్న క్రమంలో నిందితుడు సాయి కుమారు పిలుపు మేరకు తనిఖీ నిర్వహిస్తున్న ప్రదేశానికి వచ్చిన మిగితా ఇద్దరు నిందితులైన రవీందర్, ఆరీఫ్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ ను ముగ్గురు నిందితులు అతని విధులను నిర్వహించకుండా అటకంపర్చుడమే కాకుండా ట్రాఫిక్ కానిస్టేబుల్ ని దుర్భాషలాదారు. ఈ సంఘటన పై హన్మకొండ ట్రాఫిక్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదుతో కేయుసి పోలీసులు నిందితులపై కేసు నమోదు చేసినట్లుగా ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ సీతా రెడ్డి వెల్లడించారు.

# బస్ పాస్ చార్జీల పెంపు ఉపసంహరించుకోవాలి

**ఆర్టీసీలో విద్యార్థులకు ఉచిత బస్ పాస్ లు ఇవ్వాలి**

**ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ సంస్థ సాధారణ ప్రజలు, విద్యార్థుల బస్ పాస్ చార్జీలు 20శాతం పెంపు వల్ల పేద ప్రజలపై పెను భారం పడుతుందని పెంచిన చార్జీలను వెంటనే ఉపసంహ రించుకోవాలని అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏఐఎఫ్ డిఎస్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్ పాస్ చార్జీలు పెంచి ఒక్కో ప్రయాణికుడు పై ప్రతి నెల 200 వందల నుంచి 300 రూపాయలు భారం మోపిందని, ఆర్టీసీ బస్సుల్లో పేద మధ్య తరగతి ప్రజలు మాత్రమే ప్రయాణిస్తారని వారికి రాయితీలను ఇవ్వాల్సింది పోయి వారిపై భారం పెంచేలా చార్జీలు పెంచారని, పాలక ప్రభుత్వాలు కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ ప్రజలపై చార్జీల భారం మోపుతున్నరని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ఉచితంగా ఆర్టీసీలో కోట్లాది మందికి రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పుకుంటూ ఆర్టీసీ పై ఆధారపడి రోజు జీవన ప్రయాణం కొనసాగించే వారికి ఆర్థికభారం కలిగేలా ఈ చార్జీల పెంపు ఉందని, వెంటనే ఈ చార్జీల పెంపుపై ప్రభుత్వం టీజి ఆర్టీసీ సంస్థ పునరాలోచించి పెంచిన చార్జీలను తగ్గించాలని, ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి ఆర్టీసీలో విద్యార్థులకు ఉచిత బస్ పాసులు ఇవ్వాలని గడ్డం నాగార్జున డిమాండ్ చేశారు.

# అక్రమంగా తరలిస్తున్న నల్ల బెల్లాన్ని పట్టుకున్న దంతాలపల్లి పోలీసులు

**దంతాలపల్లి, జై భీమ్ న్యూస్**



మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం ఆగపేట గ్రామం నుంచి నీదనాపురం గ్రామానికి 4.50 క్వింటాల బెల్లం 50 కిలోల పట్టిక అక్రమంగా ట్రాక్టర్ లో తరలిస్తుండగా దంతాలపల్లి ఎస్సై రాజు పట్టుకొని నిదానపురం గ్రామానికి చెందిన లింగయ్య ప్రభాకర్ జలంధర్ ఉదయ్ నలుగురిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్ సీజ్ చేయడం జరిగింది.

# విద్యార్థులకు మెరుగైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**వరంగల్ ఎంపీ కడియం కావ్య**



**వరంగల్ .జై భీమ్ న్యూస్**

విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని విద్యార్థులంతా బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నతంగా రాణించాలని వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆకాంక్షించారు పోచంపల్లి న్యూ శాంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పున ప్రారంభం కార్యక్రమానికి ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు యూనిఫామ్ లను అందజేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరం ప్రారంభోత్సవం సందర్భంగా విద్యార్థులందరికీ ఎంపీ శుభాకాంక్షలు తెలియజేశారు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టిందన్నారు అందులో భాగంగానే పాఠశాలను ప్రారంభమైన మొదటి రోజున విద్యార్థుల చేతికి యూనిఫామ్స్ పుస్తకాలు అందజేయడం జరిగిందన్నారు గతంలో తాను కడియం ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు నోట్బుక్స్ యూనిఫామ్స్ అందజేసినట్లు తెలిపారు నేడు ఎంపీగా మళ్లీ పుస్తకాలు అందజేసే అవకాశం వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య డీఈవో వసంతి ఇతర అధికారులు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వైన్ షాప్ చోరీ కేసులో నిందితుడు అరెస్టు


**గూడూరు, జై భీమ్ న్యూస్**




మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో గణేష్ వైన్స్ షాపులో పోయిన సంవత్సరం దొంగతనం కాగా నిందితుడు అయినటువంటి రమేష్ ని అరెస్టు చేయగా అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఆరు నెలల పది రోజుల జైలు శిక్ష విధించడం జరిగింది.

# దేశాయిపేటలో 2 కోట్ల మున్సిపల్ స్థలం కబ్జా కళ్ళు మూసుకున్న టౌన్ ప్లాన్ అధికారులు






**పలుమార్లు ఫిర్యాదు పట్టింపులేని జి డబ్ల్యూ ఎం సి ఉన్నతాధికారులు**

**బీఎస్పీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను అనిల్ కుమార్**

**జై భీమ్, జూన్ 12 వరంగల్**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్ దేశాయిపేట్ కు చెందిన ప్రభుత్వ భూమి గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సామాజిక కార్యక్రమాలకు శ్రీకారం వినియోగించేందుకు ఈ ప్రాంతానికి చెందిన పెండ్యాల మోహన్ రావు మధుసూదన్ రావు సోదరులు దేశాయిపేట పోచమ్మ గుడికి ఆనుకొని ఉన్న 326 సర్వే నెంబర్ గల సుమారు 20 గుంటల స్థలాన్ని వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కు విరాళంగా ఇచ్చినారు ప్రస్తుతం అట్టి భూమి రెండు కోట్ల రూపాయల విలువ77 చేస్తుంది ఆ స్థలాన్ని పొగాకు రామకృష్ణ కబ్జా చేసి ఇంటి నిర్మాణం చేస్తున్నాడు ప్రభుత్వం ఆయనకు 308 సర్వేనెంబర్ లో గల 66 గజముల స్థలం కేటాయించగా అట్టి స్థలం ఇదేనని ప్రముఖ రాజకీయ నాయకుల అండదండలు నాకు ఉన్నాయని స్థానికులను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారు ఇట్టి విషయంపై బహుజన్ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా నాయకులు ప్రజా పాలనలో ఏప్రిల్ 21 న వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి కి రిప్రెటేషన్ ఇచ్చాము ఏప్రిల్ 23 న జి డబ్ల్యూ ఎం సి మున్సిపల్ అడిషనల్ కమిషనర్ జొన కు రిప్రెటేషన్ ఇవ్వడం జరిగింది ఇప్పటివరకు కబ్జాదారునుపై ఎలాంటి చర్యలు తీసుకుపోవడం మర్మం ఏంటి కబ్జాదారుడు 60 గజాల పట్టా చూపెడుతూ 320 గజాలు కబ్జా చేస్తూ నేను మాజీ నక్సలైట్ నన్ను ఎవ్వరూ ఏం చేయలేరు అంటూ మాట్లాడుతున్నారు అంటే కబ్జాదారుని వెనుక రాజకీయ నాయకులు ఎవరున్నారు వరంగల్ తూర్పులో కబ్జాలు చేసిన వారిపై కఠిన చర్యలు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు హెచ్చరించాడు మరి ఈ కబ్జా దారుడు రామకృష్ణ గౌడ్ పై వెంటనే స్పందించి ఎలాంటి చర్యలు తీసుకుంటారు వేచి చూడాలి అంటున్న దేశయిపేట గ్రామ ప్రజలు.

# దేవుడి భూములు కబ్జా చేస్తే పీడీ యాక్ట్ పెడతాం

**రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హెచ్చరిక**

**చెంగిచెర్ల దేవుడి మాన్యాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి సురేఖ**

**ఎండోమెంటు ల్యాండ్లకి ఫెన్సింగ్ వేయించి పరిరక్షించాలని అధికారులకు ఆదేశం**

**హైదరాబాద్ జై భీమ్ న్యూస్:-**

రాష్ట్రంలో దేవాదాయ శాఖకు సంబంధించిన భూమిని కబ్జా చేసేవారిపై పీడీ యాక్టులు పెడతామని, అసలు దేవాదాయ శాఖకు చెందిన భూములు కబ్జా కాకుండా చూస్తామని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. దేవుడి భూములు పరిరక్షించడమే తమ ప్రభుత్వ ధ్యేయం అని గుర్తు చేశారు. తాము అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి దేవుడి భూములు కాపాడుతున్నట్టు సురేఖ వివరించారు. గురువారం మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచెర్లలో దేవాదాయ శాఖ భూమి అన్యాక్రాంతం అవుతున్నాయన్న ఫిర్యాదు మేరకు మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ జిల్లా రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ... మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచెర్ల రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 33/8 లో 10.33 ఎకరాలు, సర్వే నెంబరు 33/9 లో 13 ఎకరాలు, సర్వే నెంబరు 33/10 లో 6.33 ఎకరాల చొప్పున మొత్తం 30.28 ఎకరాల భూమిని 1968 లో టీఎల్పీ చారిటబుల్ ట్రస్ట్ కు భూ పట్టదారులైన తోటకూర ఎల్లయ్య యాదవ్, రామయ్య చౌదరి తదితరుల ద్వారా... సీలింగ్ యాక్ట్ నిబంధనల మేరకు సదరు భూమిని 1976 సంవత్సరంలో దేవాదాయ శాఖకు అప్పగించారని తెలిపారు. అప్పటి నుంచి ఈ భూమి దేవాదాయ శాఖ పరిధిలో ఉన్నదని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈ భూమిని కాపాడుతూ వచ్చాయన్నారు. అయితే, ఈ భూములను కబ్జా చేసేందుకు కొంతమంది పని చేస్తున్నారని మంత్రి ఆగ్రహించారు. దేవాదాయ శాఖ భూములు కబ్జాకు పాల్పడిందే ఎవరైనా సరే వదిలే ప్రసక్తే లేదని మంత్రి సురేఖ హెచ్చరించారు. అయినా, భూములను స్వాధీనం చేసుకొని కబ్జా దారులపై పీడీ యాక్ట్ పెడుతామని హెచ్చరించారు. మంత్రి వెంట పర్యటించిన వారిలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, కీసర ఆర్డీవో ఉపేందర్ రెడ్డి, మేడిపల్లి తహసీల్దారు హసీనా, దేవాదాయ శాఖ సర్వేయర్లు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దేవాదాయ శాఖ అధికారులు ఈ భూములు పరిరక్షించేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. చెంగిచెర్ల భూములు, 1976లో టీఎల్పీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా దేవాదాయ శాఖకు దక్కాయని గుర్తు చేశారు. అయితే, వీటిని కొంతమంది ప్రయివేటు వ్యక్తులు కబ్జా చేసి విల్లాల నిర్మాణాలు చేపడుతున్నట్టు తమకు ఫిర్యాదులు వచ్చాయని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో స్థానిక ఎమ్మార్వోతో కలసి కొంతమంది నకిలీ సర్వే చేయించి అక్రమంగా సొంతం చేసుకునే ప్రయత్నం చేసినట్టు వివరించారు. కాగా, తాజాగా ఏడీ సర్వే చేయించగా ఈ భూములన్నీ దేవాదాయ శాఖకు చెందిన భూములుగా తేలినట్టు మంత్రి సురేఖ చెప్పుకొచ్చారు. అయితే, ఈ కబ్జా అంశం, మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, జంగయ్య యాదవ్... వరంగల్ వెళ్తున్న మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకొచ్చారన్నారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి కొండా సురేఖ వెనువెంటనే రెవెన్యూ, దేవాదాయ, పోలీసు అధికారులను పిలిపించి తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌తోనూ ఫోన్‌లో మాట్లాడారు. దేవాదాయ శాఖకి చెందిన ఈ 30 ఎకరాల భూములను రక్షించి బార్ కోడ్ చేసి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

**గత ప్రభుత్వంలో దేవుడి భూములపై నిర్లక్ష్యం..**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దేవుడి భూములపై నిర్లక్ష్యం కొనసాగింది. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి మంత్రి కొండా సురేఖ నేతృత్వంలో ఆలయ భూములపై ఫోకస్ పెట్టింది. ఎక్కడెక్కడ భూములున్నాయో... ఎన్ని వేల ఎకరాలు ఉన్నాయో... అన్యాక్రాంతమైన జాగలెన్నో... అనే లెక్కలు తీశారు. రాష్ట్రంలో వివిధ ఆలయాల పరిధిలో మొత్తం 91,827 ఎకరాలున్నట్టు ఎండోమెంట్ గుర్తించింది. అందులో 25 వేల ఎకరాలు కబ్జా అయినట్టు నిర్ధారించింది. మరో 6 వేల ఎకరాలు ఇతర రాష్ట్రాల పరిధిలో ఉన్నట్టు తేలిందని దేవాదాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

# ఆన్లైన్ జీరో పర్మిట్‌ను వెంటనే అమలు చేయాలి







**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఖనిజ అనుమతుల అమలుపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రభుత్వ పనులకు సంబంధించి చిన్న తరహా ఖనిజాలైన కంకర, మట్టి కోసం ఆన్లైన్ జీరో పర్మిట్ విధానం ద్వారా అనుమతులు తీసుకునే విధంగా కాంట్రాక్టర్లకు అవగాహన కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఇసుక, కంకర, తదితర ఖనిజ వనరులకు సంబంధించి ఆన్లైన్ జీరో పర్మిట్ సిస్టం, టీజీఎండిసి ద్వారా ఇసుక అనుమతులు తీసుకునే విధానంపై మైనింగ్, టీజీఎండిసి, రెవెన్యూ, పోలీస్, రవాణా, తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇసుక, మట్టి, కంకర, చిన్న తరహా ఖనిజ వనరులు, అనుమతులు తదితర మైనింగ్ అంశాలకు సంబంధించిన వివరాలను జిల్లా మైనింగ్ శాఖ ఏడి రవిశంకర్ వివరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. ఆన్లైన్ జీరో పర్మిట్ ను అధికారులు అమలు చేయాలని అన్నారు. ఇంజనీరింగ్ శాఖల అధికారులు ప్రభుత్వ పనులను చేపట్టిన కాంట్రాక్టర్లు ఆన్లైన్ జీరో పర్మిట్ కు దరఖాస్తు చేసినట్లయితే వెంటనే ఆమోదించాలన్నారు. తద్వారా జీరో ఆన్లైన్ పర్మిట్ విధానం ఏర్పరచి ఎక్కడ కూడా అక్రమ ఖనిజ రవాణా జరగకుండా చర్యలు తీసుకున్నట్లవుతుందన్నారు. ఇంజనీరింగ్ శాఖలకు ఎంత మేరకు ఇసుక అవసరం అవుతుందో విధిగా టీజీఎండిసికి సమర్పించాలన్నారు. 1,2 ఆర్డర్ల వాగులలో ఇసుక అక్రమ రవాణా, ఇసుక వెలికితీతకు సంబంధించి జిల్లాలో పరిపాలన పరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక అవసరం ఎంతో ఉందని, సాండ్ బజార్ ద్వారా ఆన్లైన్లో తీసుకునే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని ధర్మసాగర్, హసన్ పర్తి, ఆత్మకూర్ మండలాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉపయోగపడే విధంగా సాండ్ బజార్ కోసం 5 ఎకరాల చొప్పున గుర్తించాలని తహసీల్దార్లను ఆదేశించారు. శుక్రవారం నుండి ఇందిరమ్మ ఇండ్లకు కావలసిన ఇసుకను తీసుకునేందుకు లబ్ధిదారులకు కూపన్లను అందజేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల నిమిత్తం లబ్ధిదారులకు ఒక రేటు ప్రకారమే ఇండ్ల నిర్మాణ పనులు చేసే విధంగా మండల స్థాయిలో ప్రైస్ కమిటీ ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడ కూడా ఇష్టారీతిన ఇసుకను, చిన్న తరహా ఖనిజాలు తీయకుండా అధికారులు కాంట్రాక్టర్లకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఇసుక విధానం, అనుమతులు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవి.గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, ఏసీపీలు, వివిధ ఇంజనీరింగ్ విభాగాల జిల్లా అధికారులు, తహసిల్దార్లు, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# సమాజంలో ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడంలో ముందుండాలి




ఆపద మిత్ర వాలంటీర్ల శిక్షణ ముగింపు కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

సమాజంలో ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడంలో ఆపదమిత్ర వాలంటీర్లు ముందుండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ లోని అంబేద్కర్ భవన్ లో జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో 12 రోజులపాటు నిర్వహించిన ఆపద మిత్ర వాలంటీర్ల శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ తమ చుట్టుపక్కల ఉన్న ప్రాంతాల్లో ఆపదమిత్ర వాలంటీర్లు ఏవైనా అనుకోని విపత్తులు, ప్రమాదాలు సంభవించినప్పుడు వెంటనే అధికారులకు సమాచారం అందించాలన్నారు. వాలంటీర్లు ఎంతోమంది జీవితాలను మార్చగలరని నమ్మకం ఉందన్నారు. ప్రకృతి విపత్తులే కాదూ రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు బాధితులకు సహాయం చేయడంలోనూ వాలంటీర్లు ముందుండాలన్నారు. ఆపదమిత్ర వాలంటీర్లు సమాజానికి ఉత్తమ సేవలు అందిస్తారనే నమ్మకం ఉందన్నారు. ప్రకృతి విపత్తులు, ఆపద సమయాల్లో కాపాడటం, సహాయం చేయడం గురించి శిక్షణలో నేర్చుకున్న అంశాలను పదిమందికి నేర్పించాలన్నారు. ప్రజల్లో పాముకాటు, కుక్క కాటు గురించి కూడా చుట్టుపక్కల ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. సంబంధిత మండల పరిధిలో ఉన్న ఆపదమిత్ర వాలంటీర్ల వివరాలను స్థానిక అధికారులకు అందజేస్తామన్నారు. వాలంటీర్లు బాధ్యతతో సేవలందించాలన్నారు. ఆపదమిత్ర వాలంటీరుగా శిక్షణ పొందిన బాలికలు, మహిళలకు ఈత నేర్చుకోవడానికి స్విమ్మింగ్ పూల్ లో శిక్షణ ఇప్పించనున్నట్లు పేర్కొన్నారు. ఆపదమిత్ర వాలంటీర్లకు ప్రమాద బీమా చేయిస్తామన్నారు. ఆపదమిత్ర వాలంటీర్లు సమాజానికి మంచి చేశారనే పేరును తెచ్చుకోవాలన్నారు. 12 రోజులపాటు హనుమకొండ, పరకాల డివిజన్లలో విజయవంతంగా నిర్వహించినందుకు అగ్నిమాపక, నెహ్రూ యువ కేంద్ర, ఇతర అధికారులకు అభినందనలు తెలియజేశారు. జిల్లా అగ్నిమాపక అధికారి నాగరాజు మాట్లాడుతూ మడికొండలోని దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రంలో 126 మంది, పరకాలలో 131 మంది వాలంటీర్లకు 12 రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. వాలంటీర్లకు విపత్తుల సమయంలో ఎలా స్పందించాలి, మెడికల్ పరంగా ఏ విధంగా సేవలందించాలనే అంశాలపై శిక్షణలో అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా 12 రోజులపాటు వివిధ అంశాల్లో శిక్షణ పొందిన ఆపదమిత్ర వాలంటీర్లు శిక్షణ కార్యక్రమంలో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ఎలా స్పందించాలి, వాలంటీర్లు ఏ విధంగా సేవలు అందించాలనే విషయాలను తెలుసుకున్నట్లు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఆపదమిత్ర వాలంటీర్లకు సర్టిఫికెట్లు, ఐడి కార్డులను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల, పరకాల మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం జిల్లా మేనేజర్ జయశ్రీ, సైకాలజిస్ట్ శ్రీనివాస్, శిక్షణ పొందిన ఆపదమిత్ర వాలంటీర్లు పాల్గొన్నారు.

## కేయూలో పరిక్షల ఫీజు నోటిఫికేషన్ విడుదల

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జూలై నెలలో నిర్వహించు కాకతీయ యూనివర్సిటీ ఎంఎ,ఎం.కామ్, ఎం.ఎస్సీ, రెండవ సెమిస్టర్ (రెగ్యులర్, ఇంప్రూవ్మెంట్,ఎక్స్) పరిక్షల ఫీజు నోటిఫికేషన్ ను పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, అదనపు పరిక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ బి.ఎస్. ఎల్. సౌజన్య సంయక్తంగా విడుదల చేసారు, ఎటువంటి అపరాధ రుసుము లేకుండా జూన్ 20 వ తేది వరకు, అపరాధ రుసుము రూపాయలు 250/- తో జూన్ 26 వ తేది వరకు ఉనట్టు అ నోటిఫికేషన్ లో వెల్లడించారు, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ లో చూడవచ్చు అని తెలిపారు.

## సుబేదారి నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన రంజిత్ కుమార్

**హనుమకొండ. జై భీమ్ న్యూస్**



హనుమకొండ సుబేదారి సీఐగా ఈరోజు ఉదయం రంజిత్ కుమార్ బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఇంత కుముందు పనిచేస్తున్న సత్యనారాయణ రెడ్డి బదిలీపై టాస్క్ ఫోర్స్ కి వెళ్లగా తన స్థానంలో ఈరోజు రంజిత్ కుమార్ బాధ్యతలు చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు ప్రజా ప్రతినిధులు సహకరించాలన్నారు.

## కేయూ జంతు శాస్త్ర విభాగంలో మూడు రోజుల సెమినార్స్

నేటినుడి ప్రారంభం కానున్న జాతీయ సెమినార్

ముఖ్యతిగా పాల్గొననున్న కేయూ వీసీ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయ జంతు శాస్త్ర విభాగ అద్వర్యంలో మూడు రోజుల జాతీయ కార్యశాల హాండ్స్ ఆన్ మొలెక్యూలర్ డొకింగ్ అండ్ డ్రగ్ డిస్కొవరీ టెక్నిక్యూస్ అనే అంశం పై జూన్ 13 నుంచి 15వ తేదిల మధ్య విభాగ సెమినార్ హాల్ లో నిర్వహిస్తునట్టు, 13వ తేది మొదటి రోజు కార్యక్రమనికి వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిదిగా, డీన్ ఆచార్య జి.హనుమంతు, పాఠ్య ప్రణాళిక అద్యక్షులు ఆచార్య ఈసం నారాయణ గౌరవ అతిధులుగా విచ్చేస్తారని, ఈ కార్యక్రమానికి ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆచార్య ఈస్తారి మామిడాల, కన్వీనర్ గా ఆచార్య వై.వెంకయ్య వ్యవహరిస్తారని విభాగ అధిపతి, మూడు రోజుల జాతీయ కార్యశాల డైరెక్టర్ ఆచార్య జి.షమితా ఒక ప్రకటనలో తెలిపారు.

## చిత్రపరిశ్రమలో మరో విషాదం

నిర్మాత కె. మహేంద్ర మృతి

**గుంటూరు,జూన్12(జై భీమ్ న్యూస్):**

ప్రముఖ దర్శకుడు ఏఎస్ రవి కుమార్ మృతిని మరిచిపోకముందే టాలీవుడ్ ఇండస్ట్రీలో మరో విషాదం చోటుచేసుకుంది. తెలుగు చిత్ర పరిశ్రమలో సీనియర్ నిర్మాతగా, ఏఏ ఆర్ట్స్ అధినేతగా పేరు గాంచిన కె. మహేంద్ర (79) బుధవారం అర్ధరాత్రి కన్నుమూయడంతో ఇండస్ట్రీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గుంటూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూసినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. కె. మహేంద్ర మరణవార్తతో పలువురు సినీ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. కే మహేంద్ర పూర్తి పేరు కావూరి మహేంద్ర కాగా, ఆయన స్వస్థలం గుంటూరు. ఫిబ్రవరి 4, 1946లో జన్మించారు. దర్శకుడు కావాలని అనుకున్నారు. సీనియర్ దర్శకులు కే ప్రత్యగాత్మ, కే హేమాంభరధర రావు దగ్గర దర్శకత్వ శాఖలో పని చేశారు. ప్రొడక్షన్ కంట్రోలర్ కింద పలు చిత్రాలకు ఆయన సేవలు అందించారు. 'ప్రేమించి పెళ్లి చేసుకో (1977) చిత్రం సినిమాతో నిర్మాతగా మారారు. ఆ తర్వాత 'ఏది పుణ్యం? ఏది పాపం?', 'ఆరని మంటలు', 'తోడు దొంగలు', 'బందిపోటు- రుద్రమ్మ', 'ఎదురలేని మొనగాడు', 'ధాకూరాణి', ప్రచండ భైరవి', 'కనకదుర్గ వ్రత మహాత్యం' తదితర చిత్రాలు మహేంద్ర నిర్మించారు. శ్రీహరిని హీరోగా పరిచయం చేస్తూ 'పోలీస్' చిత్రం నిర్మించిన ఆయన మళ్లీ శ్రీహరితోనే 'దేవా' సినిమాను నిర్మించారు. మహేంద్రకు ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. ఆయన కుమార్తెను మాదాల రవి వివాహం చేసుకున్నారు. కొద్దికాలం క్రితమే మహేంద్ర తనయుడు జీతు మరణించాడు. కాజల్ అగర్వాల్ తెలుగు తెరకు పరిచయమైన నందమూరి కళ్యాణ్ రామ్ - దర్శకుడు తేజల 'లక్ష్మి కళ్యాణం' నిర్మించింది మహేంద్రనే. యాంగ్రీ స్టార్ రాజశేఖర్ హీరోగా 'అర్జున్', ఊహ నటించిన 'ప్రేమ లేని పుట్టిల్లు', కరోనాకు ముందు పోసాని కృష్ణమురళి నటించిన 'దేశముదుర్లు' సినిమాలు కూడా మహేంద్ర కూడా ఈయన నిర్మాణంలో రూపొందినవే.. రాజశేఖర్ నటించిన 'అర్జునా' సినిమా ఇంకా విడుదల కాలేదు. అయితే కుమారుడి మరణం మహేంద్రను మానసికంగా కుంగదీసిందని సన్నిహితుల సమాచారం.

## అభివృద్ధి సంక్షేమం మాకు రెండు కళ్లు

### తల్లికి వందనం విడుదల సందర్భంగా సిఎం చంద్రబాబు

**అమరావతి,జూన్ 12(జై భీమ్ న్యూస్):**

ఎన్డీయే కూటమికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. కూటమి పాలనకు నేటితో ఏడాది పూర్తయిన సందర్భంగా ఉండవల్లిలోని నివాసంలో మంత్రి లోకేశ్‌తో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ 'తల్లికి వందనం' అమలు చేస్తున్నామని చెప్పారు. సంపద సృష్టిస్తాం.. ఆదాయాన్ని పెంచుతామని ముందే చెప్పాం. పెంచిన ఆదాయాన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నాం. 'తల్లికి వందనం' పథకం 67 లక్షల మంది విద్యార్థులకు వర్తింపజేస్తున్నాం. దీనికోసం రూ.10,091 కోట్లు- ఖర్చు చేస్తున్నాం. ఇందులో రూ.1,346 కోట్లు- పాఠశాలల అభివృద్ధికి వెళు ంది. గతంలో 'అమ్మఒడి'కి ఉన్న మార్గదర్శకాలే కొనసాగిస్తున్నాం. అయితే అప్పట్లో ఒకరికి మాత్రమే ఇస్తే.. ఇప్పుడు ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ 'తల్లికి వందనం' ఇస్తున్నాం అని బాబు వివరించారు. గత ప్రభుత్వం 42,61,965 మందికి ఇస్తే.. మేం 67,27,164 మందికి వర్తింపజేశాం. అప్పటితో పోలిస్తే అదనంగా 24,65,199 మందికి ఇస్తున్నాం. అప్పుడు రూ.5,540 కోట్లు- కేటాయిస్తే.. ఇప్పుడు రూ.8,745 కోట్లు- ఖర్చు చేస్తున్నాం. రూ.3,205 కోట్లు- అదనంగా ఇస్తున్నాం. తల్లి లేకపోతే తండ్రి లేదా సంరక్షకుడి ఖాతాలో జమచేస్తాం. అనాథలకు జిల్లా కలెక్టర్ నిర్ధరించిన ప్రకారం వారి ఖాతాల్లో వేస్తాం. తల్లికి వందనం జాబితాలను గ్రామ,వార్డు సచివాలయాల్లో అందుబాటులో ఉంచుతాం. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే సరిదిద్ది సహాయం అందిస్తాం. దానికోసం జూన్ 26 వరకు ఫిర్యాదులు స్వీకరించి 30న తుది జాబితాను ప్రకటిస్తాం అని చంద్రబాబు తెలిపారు.



## తెలంగాణలో భారీగా ఐఎఎస్‌ల బదిలీ

36మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్

ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా నవీన్ మిట్టల్

హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా హరిచందన దాసరి

**హైదరాబాద్,జూన్ 12(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ ప్రభుత్వం భారీగా ఐఏఎస్‌లను బదిలీ చేసింది. 36 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ గురువారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్ శ్రీధర్‌ను నియమించింది. గనుల శాఖ ముఖ్య కార్యదర్శిగా ఆయనకు అదనపు బాధ్యతలు కట్టబెట్టింది. ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా నవీన్ మిట్టల్‌ను బదిలీ చేసింది. ఇక ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శిగా జ్యోతి బుద్ధ ప్రకాష్‌ను నియమించింది. ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా శశాంక్ గోయల్‌ను బదిలీ చేసింది. రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శిగా లోకేష్ కుమార్‌ను నియమించింది. ఆయనకు చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సీసీఎల్‌ఏ) చీఫ్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది. హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా హరిచందన దాసరిని నియమించింది. తెలంగాణ ఆయిల్‌ఫెడ్ ఎండీగా జె.శంకరయ్యను నియమించింది. తెలంగాణ భవన్ ముఖ్య కార్యదర్శిగా గౌరవ్ ఉప్పల్ బదిలీ చేసింది. సమాచార కమిషన్ సెక్రటరీగా భారతీ లకపతినాయక్‌ను నియమించింది. హన్మకొండ జిల్లా కలెక్టర్‌గా స్నేహ శబరీష్, నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా టి.వినయ్ కృష్ణారెడ్డిని బదిలీ చేసింది. రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ స్పెషల్ సెక్రటరీగా రాజీవ్‌గాంధీ హనుమంతును నియమించింది. స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా ఈ నవీన్ నికోలస్‌ను బదిలీ చేసింది. ఆర్ అండ్ ఆర్ కమిషనర్‌గా కె. శివకుమార్ నాయుడును నియమించింది. ఇక సాధారణ పరిపాలన శాఖ సంయుక్త కార్యదర్శిగా చిట్టెం లక్ష్మిని బదిలీ చేసింది. జి. సృజనకి మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది. వ్యవసాయ, సహకారశాఖ సంయుక్త కార్యదర్శిగా ఎల్. శివశంకర్‌ను నియమించింది.

## హైటెక్స్ వేదికగా గద్దర్ అవార్డులు దిల్‌రాజు

**హైదరాబాద్,జూన్ 12(జై భీమ్ న్యూస్):**

హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా ఈ అవార్డుల కార్యక్రమం జరగనుందని నిర్మాత దిల్‌రాజు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అందించనున్న గద్దర్ పురస్కారాలపై ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు మీడియాకు వెల్లడించారు. అహ్మదాబాద్‌లో చోటు-చేసుకున్న విమాన ప్రమాదం నేపథ్యంలో రాష్ట్ర మంత్రులు హాజరు కాలేకపోయారని తెలిపారు. ఆ విషాదరకర ఘటనపై మౌనం పాటిస్తూ సంతాపం తెలిపారు. అనంతరం, అవార్డుల వివరాలు వెల్లడించారు 14 ఏళ్ల తర్వాత జరగనున్న అవార్డుల వేడుకను విజయవంతం చేయాల్సిన బాధ్యత ఎఫ్‌డీసీతోపాటు- ఇండస్ట్రీక్రీ ఉంది. ఈ నెల 14న సాయంత్రం 6 గంటలకు వేడుక ప్రారంభమవుతుంది. సమాచారశాఖ ద్వారా ప్రత్యక్ష ప్రసారం కానుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు సినీ అభిమానులకు చేరువవ్వాలని కోరుకుంటున్నాం. 2014 నుంచి 2023 వరకు.. బెస్ట్ ఫిల్మ్ (ఏడాదికి మూడు చొప్పు)కు సంబంధించిన హీరో, హీరోయిన్, డైరెక్టర్, ప్రొడ్యూసర్‌లు అవార్డులు అందుకుంటారు. ఉత్తమ చిత్రాలకుగానూ ఇలా నలుగురికి పురస్కారాలు ఇవ్వనుండడం తొలిసారి. అందరూ హాజరై, విజయవంతం చేయాలని కోరుతున్నా' అని పేర్కొన్నారు.

## అనంత జిల్లాలో భారీ వర్షాలు

**అనంతపురం,జూన్ 12(జై భీమ్ న్యూస్):**

అనంతపురం జిల్లా విడపనకల్లు, ఉరవకొండ, వజ్రకరూరు మండలాల్లో భారీ వర్షం కురిసింది. పెంచులపాడు - పొలికి, ఉండబండ - పాల్తూరు, పాల్తూరు - గాజుల మల్లాపురం, పాల్తూరు - వన్నూరు గ్రామాల మధ్య ఉన్న వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో ఆయా గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. విడపనకల్లు మండలంలో రికార్డు స్థాయిలో 96.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

## మెడికల్ కాలేజీ హాస్టల్‌పై కూలిన విమానం

**అహ్మదాబాద్,జూన్ 12(జై భీమ్ న్యూస్) :**

గుజరాత్‌లో ఘోర విమాన ప్రమాదం చోటు చేసుకున్న క్రమంలో విమానం బిజె ప్రభుత్వ మెడికల్ కాలేజ్ విద్యార్థుల హాస్టల్ భవనాలపై కూలింది. ఈ ప్రమాదంలో పలువు వైద్య విద్యార్థులు మృతి చెందినట్లు తెలుస్తోంది. భోజన సమయం కావడంతో అధికశాతం మంది విద్యార్థులు హాస్టల్‌లోనే ఉన్నారు. అదే సమయంలో విమానం కూలిపోయింది. దీంతో పలువు విద్యార్థులు మృత్యువాత పడినట్లు సమాచారం. విమానం హాస్టల్ భవనంపై కూలిపోవడంతో భవనాలకు మంటలు అంటుకున్నాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. గాయపడిన వైద్య విద్యార్థులను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అహ్మదాబాద్‌లో ప్రమాదానికి గురైన ఎయిర్ ఇండియా విమానం ఫ్లయిట్ నెంబర్ ఏఐ-171 జనావాసాల్లో పడింది. దీనిలోని కొన్ని భాగాలు అక్కడే ఉన్న బీజే మెడికల్ కాలేజీ యూజీ హాస్టల్ భవనాలపై పడ్డాయి. దీంతో భారీ ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటనలో ఐదుగురు విద్యార్థులు చనిపోయినట్లు ఓ ఆంగ్ల మీడియా ఛానల్ పేర్కొంది. కనీసం పలువురు విద్యార్థులు తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. మృతి చెందిన వారిలో నలుగురు అండర్ ఎంబీబీఎస్, ఒక పీజీ విద్యార్థి ఉన్నారు. ప్రమాదం జరిగిన నిమిషాల్లో సహాయక సిబ్బంది అక్కడికి చేరుకోవడంతో పలువురిని సురక్షితంగా బయటకు తీశారు. విద్యార్థుల భోజనాలు చేస్తున్నప్పుడు ఈ ఘటన చోటు- చేసుకోవడంతో మెస్‌లో ప్లేట్లు-, ఆహారం చిందరవందరగా పడిన దృశ్యాలు వైరల్‌గా మారాయి. ప్రస్తుతం మూడు ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. వడోదర నుంచి మరో రెండు బృందాలను ఇక్కడికి తరలిస్తున్నారు. ప్రమాదస్థలి నుంచి అహ్మదాబాద్ సివిల్ ఆస్పత్రి వరకు గ్రీన్‌కారిడార్‌ను ఏర్పాటు- చేశారు.

# విమాన దుర్ఘటన మహా విషాదం






### ఘటనా స్థలిని పరిశీలించిన రామ్మోహన్, అమిత్ షా
### దుర్ఘటనపై సమగ్ర దర్యాప్తు
### కుట్ర కోణం ఉంటే ఎవ్వరినీ వదలం
### కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**అహ్మదాబాద్,జూన్ 12(జై భీమ్ న్యూస్):**

అహ్మదాబాద్ విమాన ప్రమాదం ఘటన మహావిషాదమని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. మృతుల్లో చిన్నారులు సైతం ఉన్నారన్నారు. ఈ విమాన ప్రమాద ఘటన తెలిసిన వెంటనే గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అహ్మదాబాద్ చేరుకున్నారు. అనంతరం విమాన ప్రమాద ఘనట చోటు- చేసుకున్న ప్రదేశానికి ఆయన చేరుకుని.. ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. విమాన ప్రమాద ఘటన తీరును ఉన్నతాధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయిలో పరిశీలన కోసమే తాను అహ్మదాబాద్ వచ్చినట్లు- తెలిపారు. ఈ విమాన ప్రమాద ఘటన దురదృష్టకరమని ఆయన అభివర్ణించారు. అన్ని విభాగాల సమన్వయంతో సహాయక చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ ప్రమాద ఘటనపై పూర్తి స్థాయిలో నిష్పాక్షికమైన సమగ్ర దర్యాప్తు చేస్తామని స్పష్టం చేశారు. విమాన ప్రమాదం ఎందుకు జరిగిందో దర్యాప్తు చేస్తామన్నారు. విమాన ప్రమాద బాధ్యులను ఉపేక్షించమని కేంద్రం మంత్రి రామ్మోహన్ నాయుడు ఈ సందర్భంగా ప్రకటించారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అయితే మృతుల సంఖ్యలను కనుగోనవలసి ఉందిని ఉందన్నారు. ఈ విమాన ప్రమాదంలో మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారని తెలిసి చాలా బాధగా ఉందని తెలిపారు. ఈ విమానంలో ఇతర దేశాలకు చెందిన జాతీయులు సైతం ఉన్నారని చెప్పారు. ఈ విషాదకరమైన, భయంకరమైన సంఘటనతో తాను పూర్తిగా షాక్ అయ్యానన్నారు. తాను ఇప్పటికీ షాక్‌లోనే ఉన్నానని తెలిపారు. ప్రధానమంత్రి మోదీ తనకు ఫోన్ చేసి సంఘటన స్థలంలో ఉండమని కోరారని వివరించారు. ఈ సమయంలో, నేను ప్రయాణీకులు, వారి కుటుంబాల గురించి మాత్రమే ఆలోచించగలనన్నారు. అనేక సంస్థలు సహాయక చర్యలలో నిమగ్నమై ఉన్నాయని గుర్తు చేశారు. బాధితులకు అన్ని రకాల సహాయం అందిస్తున్నామన్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుగుతోంది. అన్ని కోణాల్లో లోతైన, నిష్పాక్షికమైన దర్యాప్తు చేస్తాం. అధికారులతో సమావేశం అనంతరం మరిన్ని వివరాలు అందిస్తాం. విమానంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ ఉన్నారు. ఈ ప్రమాదానికి బాధ్యులను ఉపేక్షించం అన్నారు. మరోవైపు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అహ్మదాబాద్ చేరుకున్నారు. ఆయన సైతం సంఘటన స్థలానికి వచ్చారు. ప్రమాద ఘటనపై ఉన్నతాధికారులతో ఆయన మాట్లాడారు. సహాయక చర్యలపై ఆరా తీశారు.

## జర్నలిస్ట్ కృష్ణంరాజుకు 14 రోజుల రిమాండ్

**అమరావతి,జూన్ 12(జై భీమ్ న్యూస్):**

రాజధాని అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో జర్నలిస్ట్ వి.వి.ఆర్ కృష్ణంరాజుకు మంగళగిరి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. గురువారం మధ్యాహ్నం అతనిని మంగళగిరి కోర్టులో హాజరుపరిచారు. ఈ నెల 26 వరకు అతనికి రిమాండ్ విధిస్తున్నట్లు- కోర్టు ఆదేశించడంతో.. అతనిని గుంటూరు జైలుకు తరలించినట్లు- అధికారులు తెలిపారు. జర్నలిస్ట్ కృష్ణంరాజును బుధవారం రాత్రి విశాఖలో అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

## మృతుల కుటుంబాలకు కోటి పరిహారం

### మెడికల్ కాలేజీ హాస్టల్ భవన పునర్నిర్మాణం
### ప్రమాదంలో రమేశ్ అనే వ్యక్తి మృత్యుంజయుడు
### టాటా గ్రూప్ సంస్థ ప్రకటన విడుదల

**అహ్మదాబాద్,జూన్ 12(జై భీమ్ న్యూస్):**

అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపై టాటా గ్రూప్ స్పందించింది. ఈ విమాన ప్రమాద మృతుల కుటుంబాలకు టాటా గ్రూప్ ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ఆ యా కుటుంబాలకు రూ. కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తామని వెల్లడించింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రుల వైద్య ఖర్చులన్నీ భరిస్తామని టాటా గ్రూప్ సంస్థ ఈ సందర్భంగా స్పష్టం చేసింది. బీజే మెడికల్ కాలేజ్ హాస్టల్ భవనాన్ని పునర్నిర్మిస్తామని వెల్లడించింది. ఈ మేరకు గురువారం టాటా గ్రూప్ ఎక్స్ వేదికగా స్పందించింది. మరోవైపు ఈ ప్రమాద ఘటన నుంచి ఒకరు ప్రాణాలతో బయటపడ్డారని అహ్మదాబాద్ నగర పోలీస్ కమిషనర్ వెల్లడించారు. 11ఏ సీటు- ప్రయాణికుడు రమేశ్ బతికారన్నారు. ఈ ప్రమాదం నుంచి బయటపడిన రమేశ్ బిశ్వాస్‌కు ఆసుపత్రిలో చికిత్స జరుగుతోందని వివరించారు. ఈ ప్రమాద మృతుల సంఖ్యపై ఇప్పడే తామేమీ చెప్పలేమన్నారు. నివాస ప్రాంతంలో విమానం కూలినందున మృతుల సంఖ్య ఎక్కువే ఉండ వచ్చని అహ్మదాబాద్ నగర పోలీస్ కమిషనర్ అభిప్రాయపడ్డారు. జూన్ 12వ తేదీ మధ్యాహ్నం 1.39 గంటలకు అహ్మదాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి లండన్‌కు ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయింది. ఆ కొన్ని నిమిషాలకే ఆ విమానం కుప్పకూలింది. ఈ ఘటనలో 241 మంది మరణించారు. వీరిలో 229 మంది ప్రయాణికులు, 12 మంది విమాన సిబ్బంది ఉన్నారు. న్యూఢిల్లీ నుంచి వయా అహ్మదాబాద్ మీదగా లండన్‌కు ఈ విమానం వెళ్తోంది. మరోవైపు ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుపుతామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఈ ఘటన జరిగిన వెంటనే కేంద్ర మంత్రులు అమిత్ షా, రామ్మోహన్ నాయుడులు వేర్వేరుగా అహ్మదాబాద్‌కు చేరుకుని ఉన్నతాధికారులతో పరిస్థితిని సమీక్షించారు.

## డ్రీమ్‌లైనర్ విమానాల భద్రతపై అనుమానాలు

### ఉత్పత్తి..నాణ్యతలపై పలు సందేహాలు

**అహ్మదాబాద్,జూన్12(జై భీమ్ న్యూస్):**

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోని ఎయిర్ ఇండిమా విమానం ప్రమాదానికి గురైంది. లండన్‌లోని గాట్విక్‌కు వెళ్తున్న ఎయిర్ ఇండియాకు చెందిన ఏఐ-171 కుప్పకూలింది. ఇది బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం. టేకాఫ్ అయిన కొద్ది సమయంలోనే అదుపు తప్పింది. విమానంలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ప్రమాదం తర్వాత సంఘటనా స్థలానికి చేరుకొని, సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం నేపథ్యంలో బోయింగ్ 787-8 డ్రీమ్ లైనర్ విమానాల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. గతంలోనూ ఈ విమానాలు వివాదాల్లో కూరుకుపోయాయి. ఉత్పత్తి పక్రియ.. నాణ్యతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గతంలో ఫ్యూజ్‌లేజ్ షిమ్మింగ్, స్కిన్ సర్ఫేసింగ్ సమస్యలపై పలువురు ఇంజినీర్లు ఆరోపణలు వ్యక్తం చేశారు. బోయింగ్ అక్రమాలకు పాల్పడు తోందంటూనే,.. విమానాల తయారీలో షార్ట్‌కట్స్ వైఫల్యాలపై హెచ్చరికలు జారీ చేశారు. ఈ క్రమంలో 2020లో అనేక బోయింగ్ 787 విమానాలను ఫ్యూజ్‌లేజ్ షిమ్మింగ్ స్కిన్ సర్ఫేసింగ్ సహా నాణ్యత నియంత్రణల సమస్యల కారణంగా గ్రౌండింగ్ చేశారు. బోయింగ్ ఇంజినీర్ సామ్ సలేహ్‌పూర్ 787, 777 రెండింటిలోనూ తయారీ షార్ట్‌కట్స్, తయారీ వైఫల్యాలపై హెచ్చరికలు చేశారు. ఆయా సమస్యలు విమానాల వయసు పెరిగే కొద్ది ప్రమాదాల బారినపడే అవకాశాలుంటాయని హెచ్చరించారు. విజిల్‌బ్లోయర్ వాదనలపై ఎఫ్ఏఏ సైతం దర్యాప్తు చేశారు. 787 నిర్మాణాన్ని ప్రభావితం చేసే ఏరోస్పేస్ -గ్రేడ్ -టైటానియం మిశ్రమం బదులుగా స్టాండర్డ్ -టైటానియం తదితన పదార్థాలను వినియోగిస్తున్నట్లు- ఎఫ్ఏఏ గుర్తించింది. 787 డ్రీమ్‌లైనర్ ఉత్పత్తిలో బోయింగ్ అనేక సమస్యలను ఎదుర్కొంది. ప్రధాన సమస్యల్లో ఒకటి దాని సరఫరా గొలుసు, ఉత్పత్తి పక్రియలో జాప్యం. అలాగే, బోయింగ్ విమానం ఈ మోడల్‌లోని భాగాలకు నాణ్యత నియంత్రణ లేదని తేలింది. దాంతో భద్రతా సమస్యలను లేవనెత్తింది. భద్రతా సమస్యల కారణంగా, విమానం భద్రత, నాణ్యతను ప్రశ్నించిన నియంత్రణ సంస్థల నుంచి బోయింగ్ దర్యాప్తులను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ వివాదాలు బోయింగ్‌కు ఆర్థిక నష్టాలను తీసుకువచ్చాయి. అదే సమయంలో కంపెనీ ప్రతిష్టను సైతం ప్రభావితం చేశాయి. బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ జెట్ చుట్టూ ఉన్న వివాదం విమానయాన పరిశ్రమలో నాణ్యత నియంత్రణ, ఉత్పత్తి పక్రియల ప్రాముఖ్యతను హైలైట్ చేసింది. బోయింగ్ ఈ సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంది. కానీ, వివాదం కంపెనీ ప్రతిష్ట, ఆర్థిక పరిస్థితులను దెబ్బతీసింది.

## వారసత్వ కట్టడాల సమీపంలో మెట్రోకు బ్రేక్

### హైకోర్టులో పిటిషన్...నివేదిక ఇవ్వాలని ఆదేశం

**హైదరాబాద్,జూన్ 12(జై భీమ్ న్యూస్):**

నగరంలో మెట్రో రెండోదశ పనుల్లో భాగంగా వారసత్వ కట్టడాలైన చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్ సమీపంలో ఎలాంటి పనులు చేపట్టరాదని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. వారసత్వ కట్టడాలకు ప్రమాదం ఉందని హైకోర్టులో వ్యాజ్యం దాఖలైంది. దీనిపై విచారించిన ధర్మాసనం తాజా ఉత్తర్వులు జారీచేసింది. ఈ ప్రాంతంలో మెట్రో పనులపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. వారసత్వ కట్టడాల పరిరక్షణపై ఎలాంటి అధ్యయనం లేకుండా వాటి సమీపంలో హైదరాబాద్ మెట్రో రైల్వే ప్రాజెక్ట్ రెండో దశలో భాగంగా కారిడార్-6 పనులు చేపట్టడాన్ని సవాలు చేస్తూ యాక్ట్ పబ్లిక్ వెల్ఫేర్ ఫౌండేషన్..హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసింది. దీనిపై జస్టిస్ సుజయ్‌పాల్, జస్టిస్ యారా రేణుకలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. మెట్రో రెండో దశ పనుల కారణంగా వారసత్వ కట్టడాలైన చార్మినార్, ఫలక్‌నుమాతో పాటు- పలు కట్టడాల రక్షణకు ప్రమాదం పొంచి ఉందని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ మార్గంలో పురాణి హవేలి, దారుల్‌షిఫా మసీద్, మొగల్పూరా టూంబ్ తదితర నిర్మాణాలున్నాయన్నారు. పూర్తి వివరాలతో కౌంటరు దాఖలు చేయడానికి మూడు వారాల గడువు ఇవ్వాలని ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ కోరారు. దీనికి అనుమతిస్తూ తదుపరి విచారణ వరకు చార్మినార్, ఫలక్‌నుమాల సమీపంలో మెట్రోకు సంబంధించిన ఎలాంటి పనులను చేపట్టరాదని ఆదేశాలు జారీ చేస్తూ విచారణను వాయిదా వేసింది .వారసత్వ కట్టడాలపై పడే ప్రభావంపై అధ్యయనం చేయకుండా పనులు చేపట్టడం చెల్లదన్నారు. హెరిటేజ్ రక్షణ నిపుణులు, పట్టణ ప్రణాళికా విభాగం నిపుణులు, పర్యావరణ నిపుణులతో పాటు కమ్యూనిటీ- నిపుణులతో కూడిన స్వతంత్ర కమిటీతో అధ్యయనం చేయించాలని కోరారు. తెలంగాణ వారసత్వ కట్టడాల రక్షణ చట్టంతో పాటు- కేంద్ర పురావస్తు శాఖ చట్టం నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకున్నాకే వనులను కొనసాగించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అప్పటివరకు చారిత్రక కట్టడాల సమీపంలో మెట్రో రైల్వే పనులను నిలిపి వేసేలా ఆదేశాలు జారీచేయాలని కోరారు.

## ఎన్నో కుటుంబాల్లో విషాదం నింపిన ప్రమాదం

### భర్తను కలవాలనుకున్న నవవధువు మృత్యువాత

**అహ్మదాబాద్,జూన్ 12(జై భీమ్ న్యూస్):**

అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. ఎంతో మంది కలల్ని చిదిమేసింది. నిండు నూరేళ్ల భర్తతో జీవితం పంచుకోవాలని ఆశ పడిన ఓ నవ వధువు ఈ ప్రమాదంలో చనిపోయి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. లండన్‌లో ఉన్న తన భర్తను తొలిసారి కలిసేందుకు వెళ్లిన ఆమె జాడ తెలియక తన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. రాజస్థాన్‌కు చెందిన ఖుష్బూకు ఇటీవల వివాహమైంది. ఆమె భర్త లండన్‌లో ఉన్నత విద్య అభ్యసిస్తున్నారు. అతడు అక్కడికి వెళ్లాక తొలిసారి భర్తను కలిసేందుకు ఈ నవ వధువు బయలుదేరింది. ఈ క్రమంలోనే విమాన ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఆమె మరణించి ఉండే అవకాశం ఉంటుందని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. దీంతో ఆమె జాడ తెలియక కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. బ్రిటన్ జాతీయులు ఇద్దరు ఇటీవల గుజరాత్ పర్యటనకు వచ్చారు. ఇక్కడ ఎన్నో జ్ఞాపకాలను వెంట తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. మరి కాసేపట్లో లండన్‌కు విమానం బయలుదేరే సమయంలో ఇన్‌స్టాగ్రామ్‌లో ఎమోషన్ పోస్టు పెట్టారు. భారత్ పర్యటన ఎంతో బాగుంది. ఇక్కడ ఉన్నంత కాలం ఎన్నో సరదా క్షణాలు గడిపాం. మరికొన్ని గంటల్లో ఈ దేశాన్ని విడిచి వెళ్లడం బాధగా ఉంది. ఇక్కడ ఇదే మనకు చివరి రాత్రి. గుడ్‌బై ఇండియా అంటూ పోస్టు పెట్టారు. ప్రమాదం తర్వాత వీరి పోస్టు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 'మన దేశంపై ఎంతో ఇష్టం పెంచుకున్నారు. ఈ ప్రమాదం జరగడం ఎంతో బాధేస్తోంది' అంటూ నెటిజన్లు కామెంట్లు చేశారు. అహ్మదాబాద్‌లో చోటు- చేసుకున్న ఘోర విమాన ప్రమాదం పెను విషాదం నింపింది. 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్న ఈ విమానం ప్రమాదానికి గురి కావడంపై ప్రపంచ దేశాధినేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

## ప్రమాదాలకు పక్షులు కూడా కారణం

### అహ్మదాబాద్ ప్రమాదంపై దర్యాప్తులో తేలాల్సిందే

**అహ్మదాబాద్,జూన్12(జై భీమ్ న్యూస్):**

విమాన ప్రమాదాలకుసాంకేతిక వైఫల్యాలకు తోడు అప్పుడప్పుడూ పక్షులు కూడా కొన్ని సందర్భాల్లో ప్రమాదకరంగా మారుతున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. తాజాగా అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. స్పష్టమైన కారణం తెలియనప్పటికీ.. పక్షులు ఢీకొట్టడం వల్ల విమానం నిర్దిష్ట వేగాన్ని అందుకోలేకపోయి ఉండవచ్చని నిపుణులు అనుమానిస్తున్నారు. దీని వల్ల ప్రమాదం సంభవించే అవకాశాలను తోసిపుచ్చలేమని చెబుతున్నారు. ఘటనను బట్టి చూస్తే అనేక పక్షులు ఢీకొట్టడంతో విమానం రెండు ఇంజిన్లు శక్తికి కోల్పోయి ఉండొచ్చని ప్రాథమికంగా కనిపిస్తోంది. టేకాఫ్ సరిగా కాలేదు. పైకి వెళ్లాల్సిన విమానం ఒక్కసారిగా కిందకు దిగినట్లు ఫుటేజీలో కనిపించింది. పైలట్ వెంటనే మేడే కాల్ ఇచ్చారు. ఇంజిన్ శక్తి కోల్పోవడం లేదా విమానం పైకి ఎగరలేకపోయిన సందర్భంలోనే ఇలా జరుగుతుంది. ఏదేమైనా కచ్చితమైన కారణం మాత్రం దర్యాప్తులోనే తేలుతుందని పేర్కొన్నారు. ప్రమాదానికి గురైన విమానం 11 ఏళ్ల కొత్తదన, అందుకే ప్రమాదానికి సాంకేతిక సమస్య కారణం కాకపోయి ఉండవచ్చని విమానయాన నిపుణులు పేర్కొన్నారు. ఎయిర్‌పోర్టు పక్కనే నివాస స్థలం కావడం, ఆ ప్రాంతంలో పక్షులు ఉండే అవకాశం ఉందన్నారు. అయితే, ప్రమాదానికి ఇది కూడా ఓ కారణం అయి ఉండే అవకాశం ఉన్నప్పటికీ.. అసలు వాస్తవాలన్నీ దర్యాప్తులోనే బయటపడతాయని అన్నారు. అంతర్జాతీయ పౌరవిమానయాన సంస్థ ప్రకారం విమానాలను పక్షి ఢీకొట్టే ఘటనల్లో 92శాతం అంతగా ప్రమాదం లేదని లేనప్పటికీ.. మిగతా 8శాతం మాత్రం తీవ్ర ముప్పుగా పరిణమిస్తున్నట్లు- అంచనా. ముఖ్యంగా ఇంజిన్‌లోకి పక్షులు కూరుకుపోయిన సందర్భాల్లో పరిస్థితులు అత్యంత భయంకరంగా ఉంటున్నాయి. మరికొన్ని పరిస్థితుల్లో పక్షులు లేదా రాబందుల వల్ల విమానాలు అత్యవసర ల్యాండింగ్‌లకు దారితీస్తున్నాయి. ఫ్లైట్ రాడార్24 డేటా ప్రకారం.. ప్రమాదానికి ముందు విమానం కేవలం 625 అడుగుల ఎత్తువరకే వెళ్లినట్లు- తెలుస్తోంది. అయితే, సుదూర ప్రయాణానికి వెళ్లే ఆ విమానంలో ఇంధనం కూడా భారీగానే ఉంటుంది. ప్రమాదానికి ముందు విమాన దృశ్యాలను చూస్తుంటే.. ఎత్తుకు వెళ్లేందుకు బదులుగా విమానం వేగంగా నేల వైపు దూసుకెళ్లింది. ఇలా భారీ పరిమాణం, బరువు ఉన్న విమానం ఆ ఎత్తులో సిగ్నల్ కోల్పోవడం అత్యంత ప్రమాదకరమేనని నిపుణులు చెబుతున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

# బేబీబంప్‌తో లావణ్య త్రిపాఠి



మెగా బ్రదర్ ముద్దుల తనయుడు వరుణ్ తేజ్‌ని వివాహం చేసుకొని మెగా కోడలిగా మారింది లావణ్య త్రిపాఠి. ఈ జంట కొన్నాళ్లు సీక్రెట్‌గా ప్రేమాయణం నడిపి ఆ తర్వాత పెద్దల సమక్షంలో నిశ్చితార్థం చేసుకొని అనంతరం పెళ్లి పీటలెక్కారు. తాజాగా వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి మాల్దీవులలో ఎంజాయ్ చేస్తున్నారు. ఇలా మాల్దీవులలో ఈ ఇద్దరు తమ వ్యక్తిగత జీవితాన్ని గడుపుతున్నారు. అయితే వారు ఇలా టూర్ కు వెళ్ళినట్లు- సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మాల్దీవుల విహారయాత్ర నుండి ఒక పిక్‌ని లావణ్య త్రిపాఠి షేర్ చేసింది. మాల్దీవ్స్‌కి వెళ్లిన లావణ్య తన ఇన్‌స్టాలో భర్తతో కలిసి దిగిన పిక్ షేర్ చేయగా, ఇందులో లావణ్య బేబి బంప్‌తో కనిపిస్తుంది. ఇది చూసి నెటిజన్స్ క్యూట్ కామెంట్స్ చేస్తున్నారు. వెయిటింగ్ అంటూ ఆ పోస్ట్‌కి కామెంట్స్ పెడుతున్నారు. కాగా, 2023 నవంబర్‌లో ఇటలీలో జరిగిన ఒక విలాసవంతమైన డెస్టినేషన్ వివాహంలో వివాహం చేసుకున్నారు. ఈ జంట తరచుగా విహార యాత్రలకి వెళుతూ అందమైన క్షణాలను పంచుకుంటారు మరియు ఇప్పుడు లావణ్య పంచుకున్న పోస్ట్ మాత్ర వైరల్ అయింది. లావణ్య బేబి బంప్ పిక్ సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. లావణ్య కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే మెగా హీరో వరుణ్ తేజ్‌ను ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వివాహం తర్వాత సినిమా రంగానికి దూరమైన లావణ్య, ఇటీ-వల ఒక సినిమాతో రీఎంట్రీ- ఇవ్వనున్నట్లు- ప్రకటించారు. అయితే, ఆ తర్వాత తాను గర్భవతి కావడంతో ఆ షూటింగ్ కూడా మధ్యలోనే ఆపేసి, ప్రస్తుతం ఇంట్లోనే ఉంటూ విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇటీవల లావణ్య తన పెంపుడు కుక్క మరణించడంతో తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఎంతో అల్లారు ముద్దుగా పెంచుకుంటు-న్న తన పెంపుడు కుక్క మృతి చెందిన విషయాన్ని లావణ్య తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. తన పెంపుడు కుక్క మరణం లావణ్యని తీవ్ర భావోద్వేగానికి గురి చేసింది.



# శ్రీవారి భక్తి పారవశ్యంలో సురేఖావాణి

సీనియర్ నటి సురేఖా వాణి ఇటీవల ఓ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేయగా, అది నెట్టింట్లో తెగ వైరల్ అవుతోంది. అందులో ఆమె తన చేతిపై గోవింద నామాలు, శ్రీవారి పాదాల టాటూను చేయించుకుంటున్న దృశ్యాలు కనిపించాయి. అయితే ఈ వీడియో పై నెటిజన్ల నుంచి మిశ్రమ స్పందన వస్తోంది. టాటూ వేయించుకునే సమయంలో సురేఖా వాణి చేసిన ఎక్స్‌ప్రెషన్లు, అరుపులపై కొంతమంది నెటిజన్లు 'ఇది భక్తి చూపించడమా?' అని 'ఈ భక్తి కన్నా, వీడియోల కోసం చేసే డ్రామా ఎక్కువగా కనిపిస్తుంది' అని విమర్శిస్తున్నారు. మరి కొందరు 'దేవుడితో ఇలా ఆటలు అడటం సరైన పద్ధతి కాదు' అంటూ సలహాలు కూడా ఇస్తున్నారు. మరి కొంత మంది మద్దతుగా స్పందిస్తూ.. ' ప్రతీ ఒక్కరికీ తమ భక్తిని వ్యక్తపరచడానికి వారి ఓ రీతి ఉంటు-ంది, ఇది ఆమె వ్యక్తిగత అభిమానం మాత్రమే.. తక్కువచేసి మాట్లాడడం తగదు' అంటూ కామెంట్‌లు చేస్తున్నారు. మొత్తానికి, సురేఖా వాణి టాటూ వీడియో తో మరోసారి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నార్మల్ గానే ముందు నుండి కూడా సురేఖా వాణి తన కూతురు సుప్రితల మీద నెటిజన్లు ఎప్పుడూ నెగెటివ్ కామెంట్స్ చేస్తూనే ఉంటారు. ప్రతి విషయంలో వారిద్దరినీ ట్రోలింగ్ చేస్తూనే ఉంటారు. వెకేషన్‌లకు వెళ్లినా, పొట్టి బట్టలు ధరించినా, పార్టీలు చేసుకున్నా, పబ్బుల్లో కనిపించిన ఇలా ప్రతి విషయంలో ఈ తల్లీకూతుళ్లను నెటిజన్లు ట్రోలింగ్ చేస్తూనే ఉంటారు. ఇప్పుడు ఈ టాటూ వీడియో తో మరోసారి వైరల్ అవుతున్నారు.

# సముద్రం సీన్ కోసం కష్టపడ్డాం





## ప్రమాదంపై హీరో నిఖిల్

మెగా హీరో రామ్ చరణ్ నిర్మాణంలో, హీరో నిఖిల్ సిద్దార్థ్ నటిస్తున్న భారీ ప్రాజెక్ట్ 'ది ఇండియా హౌస్'. తాజాగా ఈ మూవీ చిత్రీకరణ సమయంలో ఓ అపశ్రుతి చోటుచేసుకుంది. ఈ ఘటన హైదరాబాద్ శంషాబాద్ సమీపంలో వేసిన భారీ సెట్‌లో బుదశారం రాత్రి జరిగింది. మూవీలో సముద్రపు సన్నివేశాల చిత్రీకరణ కొరకు ఏర్పాటు చేసిన భారీ వాటర్ ట్యాంక్ అకస్మాత్తుగా పగిలిపోయింది. దీంతో ఒక్కసారిగా పెద్ద ఎత్తున నీరు సెట్‌లోకి దూసుకువచ్చింది. ఈ ఘటనలో పలువురు సినిమా సిబ్బందికి స్వల్ప గాయాలయ్యాయి.. దీంతో వారిని వెంటనే హాస్పటల్‌కి పంపించారు. అయితే, తాజాగా ఈ సంఘటన పై హీరో నిఖిల్ స్పందించాడు.. ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ అనుభూతిని ఇవ్వాలనే ప్రయత్నంలో, కొన్నిసార్లు రిస్కులు తప్పవు. అలాంటి ఓ క్లిష్టమైన షాట్ తీస్తుండగానే ఈ ప్రమాదం జరిగింది. కానీ మా టీమ్ సకాలంలో స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది. దురదృష్టవశాత్తూ కొన్ని ఖరీదైన పరికరాలను కోల్పోయాం. కానీ దేవుడి దయ వల్ల ఎవరూ గాయలు మాత్రమే అయ్యాయి అందరం క్షేమంగా ఉన్నాం' అని తెలిపారు నిఖిల్.

# హరిహరవీరమల్లు ఎఫెక్ట్స్ కోసం భారీగా ఖర్చు



హరిహర వీరమల్లు చిత్రం భారీ బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతుంది. స్టోరీ డిమాండ్ చేయడం వల్ల ఎక్కువగా గ్రాఫిక్స్, వీఎఫ్ఎక్స్ వర్క్ అవసరం ఏర్పడింది. ఇరాన్ తో పాటు- ఇతర దేశాల్లో -టె-క్నికల్ వర్క్ జరుగుతున్నది. అయితే ఇంకా పోస్ట్ ఫ్రొడక్షన్ పనులు పూర్తి కాకపోవడం, హడావిడిగా చివరి నిమిషంలో విడుదల చేయడం ఎందుకనే ఉద్దేశంతో మేకర్స్ మరోసారి మూవీని వాయిదా వేసినట్టు తెలుస్తుంది. ఇంకా ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుంది అనే దానిపై క్లారిటీ లేదు. ఇక ఇదిలా ఉంటే ఈ సినిమా వీఎఫ్ఎక్స్ వర్క్ నెవర్ బిఫోర్ లెవెల్లో ఉంటుంది అని మేకర్స్ ప్రామిస్ చేశారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ బ్రో చిత్రం తర్వాత మళ్లీ సినిమా చేయలేదు. ఆయన సినిమాల కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. హరిహర వీరమల్లు చిత్రం జూన్‌లో విడుదల అవుతుందని ఆశగా ఎదురు చూసారు. కాని పలు కారణాల వలన వాయిదా పడుతూ వస్తుంది. హరిహర వీరమల్లు సినిమా ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం నిర్మాణ సారథ్యంలో రూపొందుతుంది. ఈ సినిమాకు ప్రముఖ దర్శకుడు క్రిష్ జాగర్లమూడితోపాటు- జ్యోతికృష్ణ దర్శకత్వ పర్యవేక్షణ బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సినిమా వాస్తవంగా జూన్ 12వ తేదీన రిలీజ్ కావాల్సి ఉన్నప్పటికీ పోస్ట్ ప్రొడక్షన్ పనులు, కొన్ని వీఎఫ్ఎక్స్ వర్కులు పూర్తి కానందున మూవీ వాయిదా పడింది. తాజా సమాచారం ప్రకారం హరిహర వీరమల్లులో మొత్తం 6000 విఎఫ్ఎక్స్ షాట్స్ ఉన్నాయట. అలాగే ప్రతీ షాట్ లో 10 లేయర్స్ ఉంటాయని, మొత్తం వర్క్ అంతా ఒకెత్తు అయితే ఒక్క క్లైమాక్స్ పోర్షన్ విఎఫ్ఎక్స్ వేరే లేవల్‌లో ఉంటుందట.దీనికోసమే మేకర్స్ ఏకంగా 25 కోట్లు వెచ్చించినట్టుగా తెలుస్తుంది. సినిమా అద్భుతంగా వచ్చేందుకు మేకర్స్ ఎక్కడా కూడా కాంప్రమైజ్ కాకుండా సినిమాని ఆడియెన్స్ కి మంచి ఎక్స్ పీరియన్స్ ఇచ్చేలా సిద్ధం చేస్తున్నారట. జూన్ 12న రిలీజ్ కావల్సిన ఈ చిత్రం వాయిదా పడడంతో జులై 4న రిలీజ్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.. అయితే ఆ రోజు విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' విడుదల కానున్నట్లు- మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.